# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం 08 జనవరి 2025 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు 8


## ఒక్క రూపాయి అవినీతి జరగలేదు



2



తెలంగాణ వ్యాప్తంగా చలి తీవ్రత కొనసాగుతోంది. ఉత్తరాది జిల్లాల్లో పొగమంచు విపరీతంగా కురుస్తోంది. చలి కూడా తీవ్రంగా ఉండటంతో వృద్ధులు, పిల్లలు వణికిపోతున్నారు. ఉదయం 10 అయినా కూడా చల్లని గాలులు వీస్తున్నాయి. దీంతో ఇంట్లో నుంచి బయట అడుగు పెట్టలేని పరిస్థితి ఏర్పడింది. జనవరి 8 నుంచి 10 వరకు రాష్ట్ర వ్యాప్తంగా బలమైన చలి గాలులు వీచే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ-హైదరాబాద్) అంచనా వేస్తోంది. అప్పటి వరకు గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణంగా ఉండవచ్చని, కానీ ఆ తర్వాత కనిష్ట ఉష్ణోగ్రతలు 2-4 డిగ్రీల సెల్సియస్ వరకు పడిపోవచ్చని ఐఎండీ తెలిపింది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 5 డిగ్రీల వరకు తగ్గుతాయని, హైదరాబాద్ సహా ఇతర ప్రాంతాల్లో 7-9 డిగ్రీల వరకు తగ్గే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు పేర్కొంటున్నారు. రాబోయే 5 రోజులు పొగమంచు పరిస్థితులు కొనసాగుతాయని ఐఎండీ పేర్కొంది. ప్రజలు జాగ్రత్తలు పాటించి, చలి తీవ్రత నుంచి రక్షణ పొందాలని సూచించారు. ఈ ఉష్ణోగ్రతలు సంక్రాంతి పండుగ వరకు కొనసాగే అవకాశం ఉందని తెలంగాణ వెదర్ మ్యాన్ పేర్కొన్నారు. కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, దీర్ఘకాలిక రోగాలతో బాధపడేవారు వెచ్చని ప్రదేశాల్లో ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సోమవారం రాత్రి నుంచి మంగళవారం వరకు హైదరాబాద్‌లో కొన్ని ప్రాంతాల్లో 11.6 డిగ్రీల సెల్సియస్ నుంచి 15 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. హెచ్‌సీయూ క్యాంపస్‌లో 11.6 డిగ్రీల సెల్సియస్, మౌలాలీలో 11.8, రాజేంద్రనగర్‌లో 12.2, ఆర్‌సీ పురంలో 12.2, అల్వాల్‌లో 13.5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.

*– హైదరాబాద్, జనవరి 7 (నినాదం న్యూస్)*

# రాబోయే 5 రోజులు జాగ్రత్త

### తెలంగాణలో కొనసాగుతోన్న చలి

# హెచ్‌ఎంపీవీ కలకలం..

### ఈ ఆహార పదార్థాలతో చెక్ పెట్టండిలా..



వివరాలు 2లో



2లో

### మొట్టమొదటి హామీకే

# దిక్కు లేకుండా పోయింది..

కాంగ్రెస్ గ్యారెంటీలపై హరీష్‌రావు ఫైర్



# మొట్టమొదటి హామీకే దిక్కు లేకుండా పోయింది..

## • కాంగ్రెస్ గ్యారెంటీలపై హరీష్‌రావు ఫైర్

**హైదరాబాద్, జనవరి 7 (నినాదం న్యూస్):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 13 నెలలు అవుతున్నా.. ఆ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఏ ఒక్కటి కూడా సంపూర్ణంగా అమలు కాలేదు. ఈ గ్యారెంటీల అమలుకు నోచుకోకపోవడంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు ఫైర్ అయ్యారు. 2024 డిసెంబర్ 9వ తేదీన జార?ండ్ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన జేఎంఎం ముఖ్యమంత్రి, అధికారంలోకి వచ్చి నెల రోజులు కూడా కాకముందే ఇచ్చిన మాట ప్రకారం మాయీ సమ్మాన్ పథకం కింద నెలకు రూ. 2,500 మహిళలకు ఇస్తున్నారని హరీష్ రావు గుర్తు చేశారు. 2023 డిసెంబర్ 7న ప్రమాణస్వీకారం చేసిన 125 ఏళ్ల పార్టీకి చెందిన తెలంగాణ ముఖ్యమంత్రి మాత్రం పదవిలోకి వచ్చి 13 నెలలు అవుతున్నా మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ప్రతినెల రూ. 2500 ఇస్తామని చెప్పిన మొట్టమొదటి హామీకే దిక్కులేకుండా పోయింది! ఇది షేమ్ అంటూ హరీష్‌రావు విమర్శించారు.

# నా మాటలు రాసిపెట్టుకోండి..

## • రేవంత్ సర్కార్ కక్ష సాధింపులపై కేటీఆర్



**హైదరాబాద్, జనవరి 7 (నినాదం న్యూస్):** నా మాటలు రాసిపెట్టుకోండి.. ఈ ఎదురుదెబ్బల నుంచి బలంగా పుంజుకుంటామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఫార్ములా ఈ కారు రేసింగ్ వ్యవహారంలో తనపై అక్రమ కేసులు పెట్టిన నేపథ్యంలో జరిగిన తాజా పరిణామాలపై కేటీఆర్ ట్విట్టర్(ఎక్స్) వేదికగా స్పందించారు. ఈ అబద్ధాలు నన్ను దెబ్బతీయలేవు.. ఈ ఆరోపణలు నన్ను తగ్గించలేవు.. మీ చర్యలు నా గమ్యాన్ని మార్చలేవు.. కుట్రలతో నా నోరు మూయించలేరని కేటీఆర్ తెలిపారు. నేటి అడ్డంకులే రేపటి విజయానికి దారి తీస్తాయని పేర్కొన్నారు. న్యాయవ్యవస్థపై తనకు గౌరవం ఉందని.. న్యాయమే గెలుస్తుందని అచంచలమైన నమ్మకం ఉందని చెప్పారు. సత్యం కోసం తన పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. తన పోరాటానికి ఈ ప్రపంచమే సాక్షిగా నిలుస్తుందని అన్నారు. ఫార్ములా–ఈ కార్ రేస్ వ్యవహారంలో తనపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును కొట్టివేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. ఈ వ్యహారంలో ఇప్పటికే ఇరు పక్షాల వాదనలు విన్న రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం క్వాష్ పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది. అరెస్టు చేయకుండా గతంలో ఇచ్చిన మధ్యతంర ఉత్తర్వులను ఉపసంహరించుకున్నది. ఈ నేపథ్యంలో హైకోర్టు తీర్పుపై కేటీఆర్ సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో ఉన్నారు. దీనిపై నందినగర్‌లోని తన నివాసంలో తన లీగల్ టీమ్‌లో చర్చిస్తున్నారు. ఈ నేపథ్యంలో అప్రమత్తమైన రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో కేవియట్ పిటిషన్ దాఖలు చేసింది. ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే తమ వాదనలు కూడా వినాలని పిటిషన్‌లో కోరింది.

# హెచ్ఎంపీవీ కలకలం..

## • ఈ ఆహార పదార్థాలతో చెక్ పెట్టండిలా..



**హైదరాబాద్, జనవరి 7 (నినాదం న్యూస్):** హెచ్ఎంపీవీ వైరస్ కలకలం సృష్టిస్తోన్న సంగతి తెలిసిందే. ఇండియాలోనూ కేసులు నమోదు అవుతున్నాయి. బెంగళూరు, అహ్మదాబాద్‌లో హెచ్ఎంపీవీ కేసులు నమోదు కావడంతో.. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అలర్ట్ అవుతున్నాయి. అంతేకాకుండా హెచ్ఎంపీవీ వైరస్ నివారణకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి..? రోగ నిరోధక శక్తిని పెంపొందించుకునేందుకు ఎలాంటి ఆహార పదార్థాలు తీసుకోవాలనే దానిపై డాక్టర్లు పలు సలహాలు సూచనలు ఇస్తున్నారు. ఈ వైరస్‌ను ఎదుర్కోవాలంటే మన మెనూలో స్వల్ప మార్పులు చేసుకోవాలని సూచిస్తున్నారు. డైట్ ప్లాన్ తప్పనిసరిగా ఉండాలని చెబుతున్నారు. రోగ నిరోధక శక్తిని పెంపొందించే ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచిస్తున్నారు. దీంతో వైరల్ ఇన్‌ఫెక్షన్‌కు గురైన త్వరగా కోలుకోనే సామర్థ్యం ఉంటుందని చెబుతున్నారు.

**ఏయే ఆహార పదార్థాలు తీసుకోవాలంటే..?**

యాంటీ ఆక్సిడెంట్స్ ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలి. అంటే ఉసిరి, ఆరెంజ్, నిమ్మ, రెడ్ పెపర్ తీసుకోవాలి. ఉసిరిలో విటమిన్ సీ పుష్కలంగా ఉంటుంది. ఆరెంజ్, నిమ్మలో కూడా విటమిన్ సీతో పాటు ఫ్లావినాయిడ్స్, లిమోనాయిడ్స్ ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తాయి. రెడ్ పెప్పర్‌లో విటమిన్ సీ, విటమిన్ బీ6, యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా లభిస్తాయి. పసుపు, అల్లం, దాల్చిన చెక్క కూడా వైరల్ ఇన్‌ఫెక్షన్లకు మంచి మెడిసిన్‌గా పని చేస్తాయి. విటమిన్ డీ, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉన్న ఆహార పదార్థాలను కూడా తీసుకోవాలి. చేపలు, మష్రూమ్స్(పుట్టగొడుగులు), పాల ఉత్పత్తులు కూడా మంచివి. రెండు రోజులకు ఒకసారి దానిమ్మ తింటే మంచిదని డాక్టర్లు చెబుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళ గ్రీన్ టీ సేవించొచ్చు.

# ఒక్క రూపాయి అవినీతి జరగలేదు

## ఫార్ములా-ఈ కార్ రేసుపై పువ్వాడ అజయ్





**హైదరాబాద్, జనవరి 7 (నినాదం న్యూస్):** ఫార్ములా–ఈ కార్ రేస్ కేసులో ఒక్క రూపాయి కూడా అవినీతి జరగలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కేటీఆర్‌ను అందులో ఇరికించేందుకు ప్రయత్నిస్తుందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజంగా కేటీఆర్ తప్పు చేసి ఉంటే ఎలాంటి శిక్షను భరించేందుకైనా సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కేసుకు సంబంధించి న్యాయపరంగా పోరాడుదామని కేటీఆర్ చెప్పారు. త్వరలోనే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమించాలని కేటీఆర్ సూచించారు. కేటీఆర్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. కాగా,ఫార్ములా–ఈ కార్ రేస్ వ్యవహారంలో తనపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును కొట్టివేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. ఈ వ్యహారంలో ఇప్పటికే ఇరు పక్షాల వాదనలు విన్న రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం క్వాష్ పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది. అరెస్టు చేయకుండా గతంలో ఇచ్చిన మధ్యతంర ఉత్తర్వులను ఉపసంహరించుకున్నది. ఈ నేపథ్యంలో హైకోర్టు తీర్పుపై కేటీఆర్ సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో ఉన్నారు. దీనిపై నందినగర్‌లోని తన నివాసంలో తన లీగల్ టీమ్‌లో చర్చిస్తున్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రులతో సమాలోచనలు చేస్తున్నారు. కాగా, క్వాష్ పిటన్‌ను హైకోర్టు కొట్టివేయడంతో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నందీనగర్‌లోని కేటీఆర్ నివాసానికి పెద్ద సంఖ్యలో చేరుకుంటున్నారు.

# పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే మా లక్ష్యం

- **రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**అల్వాల్, జనవరి 7 (నినాదం న్యూస్) :** మల్కాజ్గిరి నియోజకవర్గం పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు అవిశ్రాంతంగా శ్రమిస్తున్నామని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం అల్వాల్ టిమ్స్ హాస్పిటల్ రివ్యూ నిర్వహించారు. 897 కోట్ల అంచనా తో అల్వాల్ టిమ్స్ హాస్పిటల్ నిర్మాణం 11. 53 లక్షల స్క్వేర్ ఫీట్లల్లో హాస్పిటల్ నిర్మాణం 90 శాతం పూర్తయిన అని అన్నారు. నిర్మాణం పనులు ధర్మశాల నిర్మాణం చేపట్టలేదని అధికారులను ప్రశ్నించిన మంత్రి సనత్ నగర్ ఎల్బీనగర్ టీమ్స్ నిర్మాణంలో ధర్మశాల ఉన్నప్పుడు ఇక్కడ ఎందుకు నిర్మించడం లేదని అధికారులపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. వివిధ శాఖల మధ్య సమన్వయం లేకనే ఇబ్బందుల అవుతున్నాయి. 35 డిపార్ట్మెంట్ సేవలు అందుబాటులోకి వస్తాయన్న అధికారులు 24 ఆపరేషన్ థియేటర్స్ ఉన్నాయని మంత్రికి వివరించిన అధికారులు నిర్మాణం 90 శాతం పూర్తయిన ధర్మశాల నిర్మాణం పట్ల ఎందుకు నిర్లక్ష్యం చేశారని వాస్తు పేరిట గత ప్రభుత్వం మార్పులు చేర్పులు చేయడం వల్ల పనులు ఆలస్యం జరిగిందని మంత్రికి వివరించిన నిర్మాణ సంస్థ నిర్మాణంలో శాఖల మధ్య సమన్వయం లేక పనులు ఆలస్యం అవ్వడం బాధాకరం వచ్చే డిసెంబర్ నాటికి ఎట్టి పరిస్థితుల్లోనూ సనత్ నగర్ ఎల్బీనగర్ అల్వాల్ టీమ్స్ హాస్పిటల్ పూర్తి అధికారులకు ఆదేశించారు. ముఖ్యమంత్రి టీమ్స్ హాస్పిటల్ నిర్మాణాలపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. ప్రస్తుతం టీమ్స్ హాస్పిటల్ పనులు త్వరలో పూర్తిచేసి ముఖ్యమంత్రి చేతుల మీదగా ప్రారంభిస్తామన్నారు. హాస్పిటల్ భూమికి ఇబ్బందిగా మారితే ఎన్ఓసి మంజూరు చేయించి పరిష్కరించా లని అన్నారు. గత ప్రభుత్వం ఎక్కువ పనికి ఒక్కో టెండర్ పిలిచి అంతా గందరగోళం సృష్టిస్తే అన్నిటిని సరిదిద్దాం మనం నిర్మిస్తుంది. హాస్పిటల్ జాగ్రత్తగా నాణ్యంగా పనులు పనులు చేయాలి ప్రజలకు త్వరలో అందుబాటులోకి తేవాలనే ఆలోచనతో ముందుకు సాగాలని నిర్మాణ సంస్థకు సూచించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యమంత్రి తో మాట్లాడి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయిస్తానని కాంట్రాక్టర్ కు తెలిపారు. నాన్ ప్రాఫిట్ ఆర్గనైజేషన్ లాగా పదిమంది మెచ్చేలా హాస్పిటల్ ను నిర్మించాలని మేజర్ ఓటి ఎమర్జెన్సీ రేడియల్ వార్డు అంకాలజీ న్యూక్లియర్ మెడిసిన్ విభాగాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించిన మంత్రి ఆపరేషన్ థియేటర్ మెడికల్ వార్డు నిర్మాణంలో వైద్యశాల అధికారులతో సమన్వయం చేసుకోవాలి ఉస్మానియా హాస్పిటల్ క్లోజ్ అయింది. గాంధీలో పేషెంట్లు ఎక్కువగా వస్తున్నారు. వందల అంబులెన్స్ క్యూలో నిలబడాల్సిన పరిస్థితి ఉంది. అందుకే ఈ మూడు టీమ్స్ పూర్తయితే ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటుంది. పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ 5 లక్షల నుండి పది లక్షల వరకు పెంచాం హాస్పిటల్ ని త్వరగా పూర్తిచేసి ప్రజలకు ప్రైవేట్ భారం తగ్గుతుంది. అన్ని అంశాలను వైద్య ఆరోగ్య శాఖ మంత్రితో చర్చించి పరిష్కరిస్తాం. సంవత్సర కాలంలో నాలుగు నెలల ఎన్నికలకే ఎన్నికలకు పోయాయి. పేద ప్రజల ప్రాణాలను నిలబెట్టడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం ప్రజా పాలన ప్రభుత్వం సంవత్సర కాలంలో ఎల్ఓసి సిఎంఆర్ ఎఫ్ కింద ప్రతిరోజు లక్ష రూపాయలు పేదలకి ఇచ్చి ప్రాణాలు నిలబెడుతున్నాం ఏడాది కాలంలో ఆరోగ్యశ్రీకి 1600 కోట్లు ఇచ్చామన్నారు. కేటీఆర్ విచారణపై విలేకరులు అడిగిన ప్రశ్నకు చట్టం తన పని తాను చేసుకుపోతుందని జవాబు ఇచ్చిన మంత్రి అల్వాల్ వేయి పడకలతో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం పూర్తిచేసి ప్రజలకు అంకితం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





# అప్పు తెచ్చి... అదును చూసి ఐపి..?

- **కోదాడలో తరచూ సంఘటనలు**
- **ఐపి దారులకు వరంగా మారిన చట్టం..**
- **పట్టణంతోపాటు గ్రామీణ ప్రాంతాలలో కూడా ఐపి ఉదంతాలు**
- **అప్పులు ఇవ్వడానికి జంకుతున్న జనం**

**కోదాడ, జనవరి 7 (నినాదం న్యూస్):** చిట్టీల పేరుతో, జనం నుంచి డబ్బులు వసూలు చేయడం.. విచ్చలవిడిగా అప్పులు చేయడం.. ఇలా సేకరించిన సొమ్ముతో ఆస్తుల కొనుగోళ్లు, వ్యాపారాలు చేయడం.. అదను చూసి 'ఐపీ' పెట్టేసి భాగస్వాములు, ప్రజల నెత్తిన టోపీ పెట్టేయడం.. ఇలాంటి ఘటనలు కోదాడ లో తరచూ వెలుగు చూస్తున్నాయి.రాజ్యాంగం కల్పించిన 'రక్షణ'.. కొందరికి ఆయుధంగా మారింది. భాగస్వాములు, జనాల నమ్మకమే పెట్టుబడిగా భారీగా కూడబెట్టుకొని, ఆ తర్వాత దివాళా తీశామని కోర్టు తలుపు తట్టడం షరా మామూలుగానే మారింది.

**ఐపీ అంటేనే వణుకు...**

ఐపీ.. ఈ పదం వింటేనే కోదాడ వ్యాపారుల్లో ఇప్పుడు వణుకు పుడుతోంది. చిట్టీలు వేసిన వారి గుండెల్లో దడ పుట్టిస్తోంది. చిన్నా చితకా పాదుపు చేసిన సొమ్మును ఫైనాన్సుల్లో చిట్టీలు, పెట్టుబడుల రూపంలో పెట్టిన వారిలో కలకలం రేపుతోంది. దివాళా పేరిట టోకరా వేస్తూ కోర్టు నుంచి ఐపీ నోటీసులు పంపుతుండడంతో మార్కెట్లో తీవ్ర అయోమయం, గందరగోళం నెలకొంది. గత రెండేళ్ల కాలంలో కోదాడ పట్టణంతో పాటు మండలాల్లో ఐపీ బాట పట్టి, నమ్మిన వారికి సుమారు రూ. కోట్ల మేర కుచ్చుటోపీ పెట్టారు. పట్టణంలోని వ్యాపారస్తులు, స్కూల్ నిర్వాహకులు, ఫైనాన్స్ నడిపే వారు, తమ హోదా ను ఉపయోగించి కోట్ల రూపాయలు ఐపీ బాట పట్టారు. కేవలం పట్టణానికి మాత్రమే పరిమితమైన ఈ ఐపి తంతగం గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరించింది. ఇటీవల కోదాడ రూరల్ ప్రాంతానికి చెందిన ఓ వ్యాపారి కొంతమందికి మాయమాటలు చెప్పి దాదాపు రూ.1.40 కోట్లకు పైగా అప్పుగా తీసుకున్నట్లు సమాచారం. ఏళ్ల గడుస్తున్నా తీసుకున్న రుణంచెల్లించకపోవడంతో బాధితులు అతడిని ఒత్తిడికి గురి చేశారు. దీంతో కుటుంబ సభ్యులను తీసుకుని వ్యాపారి పరారు అవుతుండగా ఏపీ లోని ఎన్టీఆర్ జిల్లా జగయ్యపేట మండలం చిల్లకల్లు వద్ద పట్టుకుని కోదాడలోని ఓ వ్యక్తి వద్దకు తీసుకొచ్చారు. మాట్లాడుతున్న సమయంలో వ్యాపారి అక్కడి నుంచి పరారయ్యాడు. మంచి వ్యక్తిగా గుర్తింపు పొందినందుకే అప్పులు ఇచ్చామని, మోసం చేస్తాడని అనుకోలేదని బాధితులు వాపోయారు. ఆ వ్యాపారి కూడా ఐపి పెట్టేందుకు సిద్ధమవుతున్నారని విశ్వసనీయ సమాచారం...

**ఐపీ అంటే...**

ఐపీ అంటే ఇన్సాల్వెన్సీ పిటీషన్. వ్యాపారంలో నష్టాలు వచ్చినపుడు రుణ గ్రహీతలను రక్షించడానికి తయారు చేసిన చట్టమిది. నష్టాల బారిన పడిన వ్యక్తి తాను దివాళా తీసినట్లు ప్రకటించమని కోర్టును ఆశ్రయించి, తనకున్న అప్పులు, ఆస్తుల జాబితాను సమర్పించి, నష్టాలకు కారణాలను వివరించి కోర్టునుంచి రక్షణ పొందే వెసులుబాటు ఈ చట్టం కల్పిస్తోంది. అయితే, ఈ రక్షణ ప్రస్తుతం మోసగాళ్లకు వరంగా మారింది. ఐపీని అస్త్రంగా చేసుకుని 'కొందరు' నమ్మిన వారికి టోపీ పెడుతున్నారు. అయితే, ఈ చట్టం అప్పులు తీసుకున్న వారికే కాదు, ఇచ్చిన వారికి సైతం రక్షణ కల్పిస్తోంది. రుణ గ్రహీత నుంచి తమకు రావాల్సిన రొక్కం ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నప్పుడు కోర్టును ఆశ్రయించి సదరు వ్యక్తిని దివాళాకోరుగా ప్రకటించమనే అవకాశం చట్టం కల్పిస్తోంది. దివాళా పిటిషన్ దాఖలా చేసిన వ్యక్తి ఆస్తులను, అప్పులను ఇతర సాక్ష్యాలను పరిశీలించిన అనంతరం కోర్టు సదరు వ్యక్తి దివాళా తీసినట్లు ప్రకటిస్తుంది. అయితే, దివాళా పిటిషన్లు దాకలవుతున్నప్పటికీ ,కోర్టు విచారణ పూర్తయి దివాలా తీసినట్లు ప్రకటించిన కేసులు చాలా తక్కువ...

**ఎందుకు పెడుతున్నారు..?**

చిట్టీలు, ఫైనాన్స్ రూపంలో రూ.కోట్లు వసూలు చేస్తున్న వ్యాపారులు కొందరు ఇష్టారీతిన డబ్బును సొంత అవసరాలకు వాడుకుంటున్నారు. మరికొందరు 'రియల్' వ్యాపారంలో పెట్టి బురిడీ కొడుతుంటే, ఇంకొందరేమో ఆస్తులను కూడబెట్టుకొంటున్నారు. ఇంకొందరు అధిక వడ్డీలు చెల్లించడం ద్వారా నష్టపోతున్నారు. అయితే, నష్టాలను కప్పిపెడుతూ నమ్మిన వారి వద్ద నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు సమకూర్చుకుంటున్నారు. చివరకు ఆస్తులను ఇతరుల పేరిట మార్చడం, అమ్ముకోవడం ద్వారా వచ్చిన సొమ్మును దాచుకుని ఐపీ బాట పడుతున్నారు. అయితే, ఈ పిటిషన్లు దాఖలయినప్పుడు కోర్టుకు వచ్చి న్యాయ పోరాటం చేసే వ్యాపారులు తక్కువగా ఉండడంతో వంచకుల ఆటలు సాగుతున్నాయి. కొందరు నమ్మిన వారికి టోపీ పెట్టడానికి ముందస్తు ప్రణాళికతో ఐపీ ఎత్తుగడలు వేస్తున్నారు. అయితే, బడా వ్యాపారులు ఐపీ జాబితాలో ఉన్నప్పుడు వారి వ్యాపార ప్రయోజనాల దృష్ట్యా లోలోపల సెటిల్మెంట్లు చేసుకుని, చిన్న పెట్టుబడిదారులను నిండా ముంచుతున్నారు....



## రాజకీయ కక్షతోనే కేటీఆర్‌పై అక్రమంగా కేసు

**- రేవంత్‌రెడ్డివి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు : కిశోర్‌గౌడ్**

**హైదరాబాద్,జనవరి7 (నినాదం న్యూస్):** కేవలం రాజకీయ కక్షతోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై తప్పుడు కేసులు పెడుతున్నదని తెలంగాణ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు కె.కిశోర్ గౌడ్ ఆరోపించారు. ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన రేవంత్ రెడ్డి ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చలేక పోవడంతో వారి ఆగ్రహం నుంచి తప్పించుకునేందుకు కేటీఆర్ పై అక్రమ కేసులు బనాయిస్తున్నార్నారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ రాజకీయాలతో అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేయాలని చూస్తే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని కిశోర్ గౌడ్ హెచ్చరించారు. రేవంత్ రెడ్డి దుర్మార్గాలను ప్రజా క్షేత్రంలో తేల్చుకుంటామని, ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చేంతవరకూ కేటీఆర్ నాయకత్వంలో నిరంతర పోరాటం చేస్తామన్నారు. ఎన్ని కేసులు పెట్టుకున్నా ప్రజల పక్షాన పోరాడుతామని స్పష్టం చేశారు. కాగా, ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో తనపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును కొట్టివేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. ఈ వ్యవహారంలో ఇప్పటికే ఇరు పక్షాల వాదనలు విన్న రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం క్వాష్ పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది. అరెస్టు చేయకుండా గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ఉపసంహరించుకున్నది. ఈ నేపథ్యంలో హైకోర్టు తీర్పుపై కేటీఆర్ సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో ఉన్నారు. దీనిపై నందినగర్‌లోని తన నివాసంలో తన లీగల్ టీమ్‌తో చర్చిస్తున్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రులతో సమాలోచనలు చేపట్టారు.

## మా గ్రామాన్ని కొత్త మండలంలో కలుపద్దు..

### పంచాయతీ కార్యదర్శి కిగ్రామస్తుల వినతిపత్రం



**భీమదేవరపల్లి జనవరి7 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో నూతనంగా ఏర్పాటు చేయబోతున్న కొత్తకొండ మండలంలో తమ గ్రామాన్ని విలీనం చేయవద్దని గట్ల నర్సింగాపూర్ గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామంలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గట్ల నర్సింగాపూర్ గ్రామాన్ని నూతనంగా ఏర్పడబోయే కొత్తకొండ మండలంలో విలీనం చేసే ప్రక్రియను అధికారులు మానుకోవాలని విజ్ఞప్తి చేశారు.గ్రామస్తులు తమ గ్రామాన్ని భీమదేవరపల్లి మండలంలోనే కొనసాగించాలని సంతకాల సేకరణ చేసి పంచాయతీ కార్యదర్శి మధుకు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు ఉన్నతాధికారులకు తీర్మానం పంపించాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాచర్ల సారయ్య, సంగ ఐలయ్య, బొల్లంపల్లి రాజు, బొల్లంపల్లి అజయ్, మమత, కనకం కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అంటేనే కన్నింగ్

### హామీల అమలుకు వంద కొర్రీలు : మాజీ మంత్రి కేటీఆర్

**హైదరాబాద్, జనవరి7 (నినాదం న్యూస్) :** కాంగ్రెస్ అంటేనే కన్నింగ్ అని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. తెలంగాణలో అర్ధ గ్యారెంటీ అమలు, మిగతా గ్యారెంటీలకు అరవై షరతులు అని ఎద్దేవా చేశారు. అబద్ధాల కాంగ్రెస్‌లో అన్ని అరకొర గ్యారంటీలు, అర్ధ సత్యాలే అని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అమలవుతున్నది ఒకే ఒక్క గ్యారంటీ.. అది మోసం అంటూ ఫైరయ్యారు. తెలంగాణ రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ద్రోహానికి సంబంధించిన నిరసన సెగ ఢల్లీలోని ఏఐసీసీ కార్యాలయానికి తాకిందని చెప్పారు. రైతు డిక్లరేషన్‌ను ఎలా అమలుచేస్తున్నారో వివరించేందుకు తెలంగాణకు ఎందుకు రావడం లేదని రాహుల్ గాంధీని ప్రశ్నించారు. రైతు భరోసాపై తెలంగాణ రైతాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని పేర్కొంటూ ఢల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయం గేటుకు గుర్తుతెలియని వ్యక్తులు పోస్టర్లు అంటించారు. వరంగల్‌లో రైతు డిక్లరేషన్ సందర్భంగా రైతు భరోసాగా ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని రాహుల్ గాంధీ ప్రకటించారని, ఇప్పుడు దానిపై కాంగ్రెస్ యూ టర్న్ తీసుకున్నదని పేర్కొన్నారు. 2024లో రైతులకు పెట్టుబడి సాయంగా విడుదల చేసింది గుండు సున్నానే అంటూ రాశారు. ఎకరాకు రూ.12 వేలు ఇస్తామంటూ రూ.15 వేలపై సీఎం రేవంత్ రెడ్డి యూ టర్న్ తీసుకున్నారని పోస్టర్లలో తెలిపారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అంటేనే కన్నింగ్ అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## రాష్ట్రంలో గుండాయిజం నడుస్తుంది

### : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

### భూములు కోల్పోతున్న బాధితులకు పరామర్శ

**మంచిర్యాల, జనవరి 7 (నినాదం న్యూస్):** రాష్ట్రంలో రేవంత్ రెడ్డి, మంచిర్యాలలో ప్రేమ్ సాగర్ రావు గుండాయిజం చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలంలోని గుడిపేట, వేంపల్లి గ్రామ సరిహద్దులో సుమారు 276 ఎకరాలలో ఏర్పాటు చేయబో యే ఇండస్ట్రియల్ పార్కు నిర్మాణంలో భూములు కోల్పోతున్న బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ, బీసీ సామాజిక వర్గాలకు చెందిన ప్రజల భూముల ను ఎలాంటి నోటిఫికేషన్లు, జీవోలు లేకుండా గుంజుకుంటున్నారని ఆరోపించారు. మంచిర్యాలలో మీడియాపై బహి రంగంగా స్థానిక ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు బెదిరింపులకు పాల్పడు తున్నాడు. కాంగ్రెస్ నాయకుల భూముల్లో ఇండస్ట్రియల్ పార్కు నిర్మిం చాలని సవాల్ విసిరారు. పేద దళిత వర్గాలకు చెందిన రైతుల భూముల్లో ఎలా ఇండస్ట్రియల్ పార్క్ నిర్మిస్తారని ప్రశ్నించారు. రేవంత్ పాలనలో ఎస్సీలపై రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో దళితుల భూములు కబ్జా చేస్తే ఊరుకునేది లేదని, బాధితుల వెంట కేసీఆర్, కేటీఆర్ ఉన్నారని పేర్కొ న్నారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు, స్థానిక నేతలు ఉన్నారు.

# నెరవేరబోతున్న రైల్వేజోన్ కల

### నేడు ప్రధాని మోడీ శంకుస్థాపన

**విశాఖపట్టణం, జనవరి7 (నినాదం న్యూస్):** రైల్వే శాఖకు సంబంధించి రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరబోతోంది. ఏళ్లుగా ఊరిస్తున్న దక్షిణ కోస్తా రైల్వేజోన్ ఏర్పాటుకు కీలక ముందడుగు పడిరది. విశాఖ కేంద్రంగా జోన్ కార్యాలయం నిర్మాణానికి భారత ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన చేయనున్నారు. వందేళ్ల చరిత్ర కలిగిన విశాఖ కేంద్రంగా వాల్తేర్ డివిజన్ తో కూడిన జోన్ ఏర్పాటు అనేది డిమాండ్. విభజన చట్టం 13వ షెడ్యూల్లో ఇచ్చిన హామీ మేరకు 2019 ఫిబ్రవరిలో కేంద్ర ప్రభుత్వం దక్షిణకోస్తా రైల్వేజోన్ ప్రకటన చేసింది. ప్రస్తుతం ఉన్న గుంతకల్లు, గుంటూరు, విజయవాడ డివిజన్లతో కలిపి జోన్ ను ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడిరచింది. వాల్తేర్ డివిజన్ ను రెండు భాగాలుగా విభజించి విజయవాడ డివిజన్‌లో విలీనం చేయాలని.. మిగిలిన భాగాన్ని తూర్పు కోస్తా రైల్వేజోన్ పరిధిలోని రాయగడ కేంద్రం కొత్త డివిజన్ ఏర్పాటుకు నిర్ణయించింది. ఈ పక్రియలో రాయగడ డివిజన్ రూపుదిద్దుకోగా వాల్తేర్ మనుగడ విరీద క్లారిటీ లేదు. జోన్, డివిజన్ కొనసాగించడం ద్వారానే ఆశించిన ప్రయోజనాలు సాధ్యం అంటున్నాయి రైల్వే యూనియన్ లు. మొత్తంగా ఎట్టకేలకు రైల్వేజోన్ కల సాకారం అవుతుండగా.. ప్రధాని మోడీ చేతులు విరీదుగా శంకుస్థాపన జరుగుతుండటం రాజకీయ వర్గాల ఆసక్తిని రెట్టింపు చేసింది. విశాఖలోని ముడసర్లోవ దగ్గర రైల్వేకు కేటాయించిన భూముల్లో జోనల్ హెడ్ క్వార్టర్ సముదాయం రూపుదిద్దుకోనుంది. ఇక్కడ రైల్వేశాఖకు 52 ఎకరాల స్థలం ఉండగా, సుమారు పదెకరాల్లో కొత్త భవనాలు వస్తాయి. 149 కోట్లతో 9 అంతస్తుల్లో భవనాలు నిర్మాణం కోసం టెండర్ల పక్రియను ప్రారంభించింది రైల్వేశాఖ. వాస్తవానికి దక్షిణ కోస్తా జోన్ పక్రియ వైసీపీ ప్రభుత్వ హయంలోనే ప్రారంభమైనప్పటికీ భూ కేటాయింపుల్లో జాప్యం జరిగిందని రైల్వే వర్గాలు చెబుతున్నాయి. ముడసర్లోవలో ప్రతిపాదించిన భూములు రిజర్వాయర్ క్యాచ్ మెంట్ ఏరియాకు దగ్గరగా వుండటం, సాగు చేసుకుంటున్న రైతుల నుంచి అభ్యతరాలు రావడం కారణం. కూటమి ప్రభుత్వం అధికారంలో కి వచ్చిన తర్వాత జోన్ భూములపై వున్న అడ్డంకులను తొలగించేందుకు చర్యలు చేపట్టింది. చినగదిలి మండలం ముడసర్లోవలో 52.22 ఎకరాలు కేటాయించింది. గత ఆగస్టులో ఆ భూమిని రైల్వేకు అప్పగిస్తూ ప్రొసీడిరగ్స్ ఇచ్చింది. మ్యుటేషన్ ద్వారా రైల్వేశాఖకు భూమి ఇచ్చినట్లు రెవెన్యూ రికార్డుల్లోనూ నమోద్కెంది. ఉత్తరాంధ్ర అభివృద్ధికి రైల్వేజోన్ మైల్ స్టోన్ అవుతుందని ప్రభుత్వం చెబుతోంది.. రైల్వే జోన్ కోసం భూముల కేటాయింపులో జాప్యం కారణం అవ్వడం పై అధికార, విపక్షాల మధ్య డ్కెలాగ్ వార్ నడుస్తోంది. గత ఏడాది జనవరిలోనే తమ ప్రభుత్వం క్లియరెన్స్ ఇచ్చిందని.. అదే భూముల్లో జోనల్ కార్యాలయం నిర్మాణం చేస్తూ విమర్శలు చేయడం కరెక్ట్ కాదంటోంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. ఈ వ్యవహారం పక్కన పెడితే.. తూర్పు కోస్తా రైల్వే జోన్ లో వాల్తేర్ డివిజన్ ప్రస్థానంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో ఒక్క రూపాయి అవినీతి జరగలేదు

### : పువ్వాడ అజయ్‌కుమార్

**హైదరాబాద్, జనవరి7 (నినాదం న్యూస్): :** ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో ఒక్క రూపాయి కూడా అవినీతి జరగలేదని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కేటీఆర్‌ను అందులో ఇరికించేందుకు ప్రయత్నిస్తుందని  పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజంగా కేటీఆర్ తప్పు చేసి ఉంటే ఎలాంటి శిక్షను భరించేందుకైనా సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కేసుకు సంబంధించి న్యాయపరంగా పోరాడుదామని కేటీఆర్ చెప్పారు. త్వరలోనే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమించాలని కేటీఆర్ సూచించారు. కేటీఆర్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. కాగా,ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో తనపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును కొట్టివేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చిందన్నారు. ఈ వ్యహా రంలో ఇప్పటికే ఇరు పక్షాల వాదనలు విన్న రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం క్వాష్ పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చిందని పేర్కొన్నారు. అరెస్టు చేయకుండా గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ఉపసంహ రించుకున్నదని తెలిపారు. ఈ నేపథ్యంలో హైకోర్టు తీర్పుపై కేటీఆర్ సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో ఉన్నారు. దీనిపై నందినగర్‌లోని తన నివాసంలో తన లీగల్ టీమ్‌లో చర్చిస్తున్నారన్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రులతో సమాలోచనలు చేస్తున్నారని తెలిపారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల సంస్థలో ఖాళీలు

### 65 ఐ.టి, రెండు పీఆర్‌ఓ ల పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**హైదరాబాద్, జనవరి7 (నినాదం న్యూస్):** తెలంగాణా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థలో 65  ఐ.టి. ఇన్స్ట్రక్టర్, ఇద్దరు పీఆర్‌ఓ పోస్టులను భర్తీ చేయడానికి నేటి నుండి ఈనెల 10 వతేదీ వరకు దరఖా స్తులను ఆహ్వానిస్తున్నట్టు గురుకుల విద్యాలయాల సంస్థ ప్రకటిం చింది. ఐ.టి. ఇన్స్ట్రక్టర్లకు ఎంటెక్, బీటెక్, ఎంసీఏ లలో కంప్యూటర్స్ పూర్తి చేసిన వారు, పీఆర్‌ఓ పోస్టులకు జర్నలిజంలో డిగ్రీ పూర్తి చేసి కనీసం పది సంవత్సరాల అనుభవం ఉన్నవారు దరకాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ పోస్టులకు ఆసక్తి చూపే అభ్యర్థులు ఈనెల 10 వ తేదీ సాయంత్రం 4 గంటల లోగా మాసబ్ ట్యాంక్ లోని దేశోద్ధారక భవన్ తెలంగాణా సాంఘి క సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ప్రధాన కార్యాలయంలో దరకా స్తుఫారాలను పొంది అప్లై చేయాలని, మరిన్ని వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని సంస్థ నేడు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపింది.

## దాచేపల్లి వద్ద పట్టాలు తప్పిన గూడ్స్

**పల్నాడు, జనవరి7 (నినాదం న్యూస్):**
పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం శ్రీనివాసపురం వద్ద మంగళవారం ఉదయం గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. దీంతో గుంటూరు- హైదరాబాద్ మధ్య నడవాల్సిన రైళ్ళ ను అధికారులు విజయవాడ విరీదుగా దారి మళ్లించారు. విష్ణుపురం రాశి సిమెంట్ ఫ్యాక్టరీకి లోడిరగ్ కోసం వెళు తుండగా ఈ ప్రమాదం జరిగింది. రైల్వే పోలీసులు, అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయకచర్యలు చేపట్టారు.

## విద్యుత్ షాక్‌తో ఎలక్ట్రీషియన్ మృతి

**జయశంకర్ భూపాలపల్లి, జనవరి7 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. విద్యుత్ షాక్‌తో ఎలక్ట్రీషియన్ మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన కొత్తపల్లి (ఎస్ ఎం) గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివారలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన నాలుక రవి (50) అనే ఎలక్ట్రీషియన్ కరెంటు మోటార్ రిపేరు చేస్తూ విద్యుత్ షాక్‌తో మంగళవారం ఉదయం మృతి చెందాడు. గ్రామంలో మొరంచ వాగు వద్ద ఓ రైతు కరెంటు మోటార్ చెడిపోవడంతో రిపేరు చేయడానికి వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వం దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా, రవి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## సతీసమేతంగా ఆమ్‌ఆద్మీ పార్టీలోకి బీఎస్పీ నేత

**న్యూఢిల్లీ, జనవరి7 (నినాదం న్యూస్):** దేశ రాజధాని ఢల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడటంతో వివిధ పార్టీల్లో చేరికలు, రాజీనామాలు జోరందుకున్నాయి. తాజాగా ఢల్లీకి చెందిన బీఎస్పీ నేత మదన్ మోహన్ తన భార్య సుధేశ్వతితో సహా అధికార ఆమ్ ఆద్మీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ సమక్షంలో వారు ఆ పార్టీలో చేరారు. సంజయ్ సింగ్ వారికి స్వయంగా పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మదన్ మోహన్ దంపతులు సంజయ్ సింగ్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చారు. కాగా ఢల్లీ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. ఫిబ్రవరి 5న ఢల్లీ అంతటా ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 8న ఓట్లను లెక్కించి ఫలితాలు వెల్లడిరచనున్నారు. మంగళవారం భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ ప్రెస్‌మీట్ పెట్టి ఢల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు.

## ఆశారాం బాపుకు మధ్యంతర బెయిల్ మంజూరు

**న్యూఢిల్లీ, జనవరి 7 (నినాదం న్యూస్):** ఆధ్యాత్మిక గురువు ఆశారాం బాపుకు సుప్రీంకోర్టు మంగళవారం మధ్యంతర బెయిల్ మంజూరీ చేసింది. ఆరోగ్యం క్షీణిస్తున్న నేపథ్యంలో మార్చి 31వ తేదీ వరకు ఆయనకు బెయిల్ ఇచ్చారు. మెడికల్ గ్రౌండ్స్ మీద 86 ఏళ్ల ఆశారాం బాపుకు బెయిల్ ఇస్తున్నట్లు కోర్టు తెలిపింది. జస్టిస్ ఎంఎం సుంద్రేశ్, జస్టిస్ రాజేశ్ బిందాల్‌తో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలను పాస్ చేసింది. ఆశారాం బాపు తరపున సీనియర్ న్యాయవాది దేవదత్త కమాత్ వాదించారు. ఆయనతో పాటు అడ్వకేట్లు రాజేశ్ గులాబ్ ఇనాందార్, శాశ్వత్ ఆనంద్ కూడా ఉన్నారు. ఆశారాం బాపు అసలు పేరు అసుమల్ సిరుమలాని హర్పలని. జోద్‌పూర్‌లోని అతన ఆశ్రమంలో ఓ టీనేజ్ అమ్మాయిని రేప్ చేసిన ఘటనలో అతన్ని అరెస్టు చేశారు.జోద్‌పూర్ కేసులో బెయిల్ దొరికినా.. మరో రేప్ కేసులో అతని పేరు ఉన్న కారణంగా ఇప్పుడే అతను జ్కెలు విడిచి బయటకు రాలేరు. 2013లో గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఓ మహిళను కూడా ల్కెంగికంగా వేధించినట్లు ఆశారాంపై ఆరోపణలు ఉన్నాయి.

# జర్నలిస్టు ముకేశ్ చంద్రకర్ హత్య పిరికిపంద చర్య

**- దోషులను కఠినంగా శిక్షించాలి**
**-తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ డిమాండ్**



**భూపాలపల్లి, జనవరి 7 (నినాదం న్యూస్):** చత్తీస్గఢ్ జర్నలిస్టు ముకేశ్ చంద్రకర్ హత్య చేయడం పిరికి పందల చర్య అని,దోషులను కఠినంగా శిక్షించాలి అని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ ఎన్.యు.జె (ఐ) స్టేట్ అర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్,జయశంకర్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్,జిల్లా ప్రధాన కార్యదర్శి జల్దీ రమేష్ లు యూనియన్ తరుపున డిమాండ్ చేశారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు.వాస్తవాలను వెలికి తీసే జర్నలిస్టులను హత్యాలతో,భౌతిక దాడులతో భయభ్రాంతులకు గురి చేయాలను కోవడం అవినీతిపరుల అవివేకమే అవుతుంది తప్ప,హత్యలు,భౌతిక దాడులకు జర్నలిస్టులు భయపడరనే విషయాన్ని ప్రభుత్వాలు గుర్తుతెరగాలని హెచ్చరించారు. ప్రభుత్వ యంత్రాంగంలో భాగమైన అవినీతి కాంట్రాక్టర్లు తీరును,వారికి కాపలా కాస్తున్న ప్రభుత్వ యంత్రాంగంను తీరును తీవ్రంగా వ్యతిరేకిస్తూ దోషులకు కఠినంగా శిక్షించాల్సిందిగా యూనియన్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ దారుణ హత్య వ్యవహారంలో విచారణను వేగవంతం చేసేందుకు కాలపరిమితి విధించాలని,హంతకులను చట్ట ప్రకారం శిక్షించాలని టీ.ఎస్.జే యూ డిమాండ్ చేస్తుందన్నారు.ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక చట్టం అంశాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ముకేశ్ చంద్రకర్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు..

## మాధవరావు సేవలు మరువలేనివి



**- ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ బిక్షపతి గౌడ్**

**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** మానవ హక్కుల కోసం నిరంతరం కృషి చేసిన మానవ హక్కుల నేత గొర్రెపాటి మాధవరావు సేవలు మరువలేనివని ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి ఉద్యోగుల కార్యాలయంలో మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు కర్ణాటక సమ్మయ్య అధ్యక్షతన మాధవరావు సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవరావు చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాధవరావు అనారోగ్యంతో మరణించడం చాలా బాధాకరమైన విషయమ అన్నారు మానవుల స్వేచ్ఛ కోసం ఎన్నో ఉద్యమాలు నిర్వహించారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, మానవ హక్కుల నేతలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి భద్రత సమిష్టి బాధ్యత



**భూపాలపల్లి, జనవరి 7 (నినాదం న్యూస్)** రహదారి భద్రత సమిష్టి బాధ్యత అని జిల్లా రవాణా శాఖ అధికారి సంధాని అన్నారు.మంగళవారం ఘన్పూర్ మండలం చెల్పూర్ లో జాతీయ రోడ్ భద్రత మాసోత్సవంలో భాగంగా ఆటో యూనియన్, మోటార్ సైకిల్ పై ప్రయాణించే వారందరికీ రోడ్ నియమ నిబంధనలను సూచిచడం జరిగిందని ఆయన తెలిపారు. రోడ్ భద్రత అనేది అందరీ సమిష్టి బాధ్యత ఇందులో ప్రతి ఒక్కరు భాగస్వాములుకావాలని, మోటార్ సైకిల్ మీద ప్రయాణిచ్చే ప్రతి ఒక్కరు తప్పకుండ హెల్మెట్ ను ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని, ఓవర్ స్పీడింగ్, ఓవర్ టేకింగ్ చెయ్యరాదని సూచించారు.ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకూడదని, వాహనానికి కావలిసిన అన్ని పత్రాలను సక్రమంగా ఉంచాలని ఆయన సూచించారు.ప్రమాదం అనేది హటాత్తు పరిణామని, మన భారతదేశంలో ఎక్కువ మరణాలు రోడ్ ప్రమాదాల ద్వారానే జరుగుతున్నాయని, అందుకు ప్రధాన కారణాలు అవగాహన లోపం, తాజాగ్రత్త వల్లనే సంభవిస్తున్నాయని కాబట్టి అందరు రోడ్ నియమ నిబంధలను తప్పకుండా పాటించాలని ఆటో యూనియన్ నాయకులకు, డ్రైవర్లను సూచిస్తూ వారితో సంయుక్త ప్రమాణం చేయించారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్స్ శ్రీనివాస్, హెడ్ కాన్స్టేబుల్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాలలో ఖేల్ ఉత్సవ్ క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్



**భూపాలపల్లి, జనవరి 7 (నినాదం న్యూస్):**భూపాలపల్లి నియోజకవర్గం చిట్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్ మైదానంలో ఏబీవీపీ చిట్యాల యూనిట్ వారి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన ఐదు మండలాల జోనల్ స్థాయి క్రీడా పోటీలను ఈరోజు(మంగళవారం) భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమి గెలుపుకు నాందిగా భావించాలన్నారు. ఇక్కడున్న విద్యార్థులు మంచి క్రీడాకారులుగా, విద్యావంతులుగా ఎదగాలన్నారు. మీ మీద మీ తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా క్రమశిక్షణతో ప్రణాళిక బద్ధంగా చదువుకోవాలని కోరారు. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, సిఆర్ పల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ మొకిరాల మధువంశీకృష్ణ క్రీడాకారులకు టీ షర్ట్స్ ను స్పాన్సర్ చేయగా, ఆ టీ షర్ట్స్ ను ఎమ్మెల్యే క్రీడాకారులకు అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే కబడ్డీ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కబడ్డీ ఆడి సందడి చేశారు.

## డీటీఎఫ్ డైరీ...క్యాలెండర్ ఆవిష్కరణ



మహాముత్తారం, జనవరి 07(నినాదం న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో డెమొక్రటిక్ టీచర్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన డైరీ, క్యాలెండర్లను మండల తహసిల్దార్ శ్రీనివాస్, మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, మండల విద్యాశాఖ అధికారి సంజీవ రెడ్డి, స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు లావుడియా ప్రకాష్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా డెమొక్రటిక్ టీచర్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయిత తిరుపతి పాఠశాలల్లో నెలకొన్నసమస్యలను మండలాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మారుమూల ప్రాంతాల్లో పాఠశాలకు హాజరుకాని విద్యార్థులను హాజరయ్యే విధంగా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని, పాఠశాలల బలోపేతానికి, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని ముఖ్య అథితులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డెమొక్రటిక్ టీచర్ ఫెడరేషన్ మండల అధ్యక్షులు జాటోత్ రామ్ సింగ్, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, జిల్లా కౌన్సిలర్లు హాట్కర్ దేవ్ సింగ్, ప్రభాకర్, రత్నకుమారి, ఆలం మల్లేష్, ఉపాధ్యాయులు మంజుల, రాజేంద్రన్, భాస్కర్, భాగ్యవతి, పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి....

**- ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంలో నిర్వహించే మెగా జాబ్మేళాను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ కోరారు. జిల్లా గ్రామీణాభివృద్ధి-ఈజీ ఎంఎం హైదరాబాద్ ఆధ్వర్యంలో పీఎస్ఆర్ గార్డెన్స్ చల్వాయిలో నిర్వహించే మెగా జాబ్ మేళా ఏర్పాట్లను ఆయన పరిశీలించి, అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రసిద్ధిగాంచిన 50 ప్రత్యేకమైన డైరెక్ట్ ప్లేస్మెంట్ ఇచ్చే కంపెనీలకు, ప్రత్యేకమైన స్టాల్స్ ను ఏర్పాటు చేసి, శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించే స్టాల్స్ ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జాబ్ మేళాకు వచ్చే యువతకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేస్తూ, అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. మెగా జాబ్ మేళాకు నిరుద్యోగ యువతీ యువకులు హాజరై వివిధ కంపెనీలలో ఉద్యోగం పొందే విధంగా, మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఏ సంపత్ రావు, డిపిఎం ఏ సతీష్ , ఏపీఎం డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## లింక్ రోడ్లు నిర్మించాలని ప్రజావాణిలో వినతి...



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** ములుగు మండలంలోని ఏజెన్సీ గ్రామాలకు లింక్ రోడ్లు నిర్మించి రవాణ సౌకర్యం మెరుగుపర్చాలని జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్జీకి బారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ములుగు మండలంలోని ఏజెన్సీ ప్రాంతమైన జగ్గన్నగూడెం నుండి కోటాయి రాంపూర్ వరకు నూతన రోడ్డు నిర్మించాలని ఏజెన్సీ ఆదివాసి గిరిజన ప్రజలకు రవాణ సౌకర్యం ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరారు. కొత్తూరు యాపల గడ్డ నుండి పోట్లాపూర్ వరకు, పొట్లాపూర్ నుండి కోనాపూర్ వరకు, పొట్లాపూర్ నుండి కొండాపూర్ వరకు, పత్తిపెల్లి నుండి నల్లవెల్లి మండలం మూడు చెక్కలపల్లి గ్రామం వరకు రోడ్లు నిర్మించాలని వారు పేర్కొన్నారు. నూతన రోడ్లను నిర్మించి ములుగు మండలం నల్లబెల్లి నర్సంపేట కొత్తగూడెం ప్రజలకు రావణా సౌకర్యం ఏర్పడి ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎండి అంజాద్ పాషా అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ముత్యాల రాజు, సీనియర్ నాయకులు ఇంజన్ కొమురయ్య మండల కమిటీ సభ్యుడు భూక్య పరంసింగు, నునావత్ సాంబు నాయక్, పాల్గొన్నారు.

## అద్దె డబ్బులు చెల్లించాలని... పాఠశాల ఎదుట బిల్డింగ్ యజమాని నిరసన

**భూపాలపల్లి, జనవరి 07 (నినాదం న్యూస్):** గత మూడేళ్లుగా అద్దెకు ఉంటూ ఏడాదిగా అద్దె బకాయిలు చెల్లించడం లేదని, అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదంటూ మైనార్టీ రెసిడెన్సియల్ పాఠశాల బిల్డింగ్ యజమాని ఆవేదన వ్యక్తం చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ భవనంలో ఉన్న మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను సింగరేణి భవనంలోకి మార్చుతున్నారనే సమాచారం తెలుసుకున్న సదరు బిల్డింగ్ యజమాని కుటుంబ సభ్యులతో వచ్చి పాఠశాల ఎదుట నిరసన తెలిపారు. గత మూడేళ్ల క్రితం తమ బిల్డింగ్ను అద్దెకు తీసుకుని మైనార్టీ రెసిడెన్సియల్ పాఠశాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. గత ఏడాది నుంచి అద్దె చెల్లించడం లేదని వాపోయారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదనిన్నారు.

## హనుమకొండలో
# బీజేపీ దిష్టిబొమ్మ దహనం



**వరంగల్ బ్యూరో,నినాదం (న్యూస్) :** అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, వయనాడ్ ఎంపీ ప్రియాంకగాంధీపై ఢిల్లీ రాష్ట్ర కల్కాజీ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ బిధూరి చేసిన అనుచిత వ్యాఖ్యలను హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. మహిళా వ్యతిరేక వ్యాఖ్యలు చేసిన రమేష్‌పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈమేరకు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీజేపీ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలంటే కనీస గౌరవ, మర్యాద లేని వ్యక్తికి బీజేపీ పార్టీ టికెట్ ఇచ్చి వారికి ఓట్లు వేయమని అడగటం సిగ్గుచేటని అన్నారు. రమేష్ బిధూరి తన వాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని, బీజేపీ రమేష్‌ని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి పక్కనపెట్టి మత విద్వేషాలు, రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడం సరికాదన్నారు. బీజేపీ దేశ అభివృద్ధి కోసం పాటుపడాలని, మహిళలను గౌరవించాలని ఆయన సూచించారు.

## పనులు వేగంగా జరగాలి..
## అసంపూర్తివి కంప్లీట్ చేయాలి..

**వరంగల్ బ్యూరో,నినాదం (న్యూస్)**బీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని, పనుల్లో వేగం పెంచాలని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ పి.ప్రావీణ్య అధ్యక్షతన పశ్చిమ నియోజకవర్గ స్థాయి సమీక్ష జరిగింది. సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తనాజీ వాకాడే హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ భద్రకాళి బండ్, వడ్డేపల్లి బండ్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. బండ్ ఆవరణలో ఓపెన్ జిమ్ లను ఏర్పాటుచేసి మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నగరంలో పార్క్ లలో ఉన్న ఓపెన్ జిమ్ పరికరాలను మరమ్మతులు చేసి నాణ్యత ప్రమాణాలు పాటించాలని కోరారు. బాలసముద్రం, పోతన నగర్ లలో ఉన్న డంపింగ్ యార్డులను వెంటనే పూర్తి చేయాలని, స్థానికులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.నగరంలో ఇంకా ఏమైనా కబ్జాలు ఉంటే అధికారులు వెంటనే తమ దృష్టికి తీసుకుని రావాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని, రోడ్డుపై ఉన్న వారిని లోపలికి తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రధాన రహదారుల వెంట ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలన్నారు. రద్దీగా ఉండే దవాఖానలు, షాపింగ్ మాల్స్, హోటల్స్ లలో గ్రౌండ్ లలో పార్కింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా నూతనంగా నిర్మించే వ్యాపార సముదాయాల భవనాలకు పార్కింగ్ సౌకర్యం ఉంటేనే పర్మిషన్ ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భద్రకాళి అమ్మవారి దర్శనం కోసం భక్తుల సాంద్రత ఎక్కువగా ఉన్న దృష్ట్యా భక్తులకు అసౌకర్యం కల్పించకుండా ఉండేలా రెవెన్యూ, కార్పొరేషన్, టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పార్కింగ్ ఏర్పాటుకు ప్రత్యేక కమిటీ వేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించిన కాంట్రాక్టర్లకు ఖచ్చితమైన ఆదేశాలు ఇవ్వాలని కాంట్రాక్టర్ తీసుకున్న పనులను అన్నింటిని సమవుజ్జీగా ప్రారంభించాలని నిర్ణయించారు. మాస్టర్ ప్లాన్ అనుగుణంగా నగరంలోని ప్రధాన రహదారులకు ఇరువైపులా విస్తరణ పనులను చేపట్టాలని అధికారులకు ప్రత్యేక అధికారాలు జారీ చేశారు. హనుమకొండ బస్టాండ్ జంక్షన్ నుంచి కాంగ్రెస్ భవన్ వరకు ఎడమ వైపు ఉన్న ప్రభుత్వ స్థలాన్ని వెడల్పు చేస్తే రోడ్డు పై ట్రాఫిక్ నియంత్రణ జరుగుతుందని నిర్ణయించారు. ప్రధాన రహదారుల్లో ఉన్న భవనాలకు వెనక్కి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# వైభవంగా ఐనవోలు మల్లన్న బ్రహ్మోత్సవాలు

**-ఎక్కడా లోపాలు తలెత్తొద్దు**

**-అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి**

**-భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి**

**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశం**

**-ఐనవోలు మల్లికార్జునస్వామి జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం**





**వరంగల్ బ్యూరో,నినాదం (న్యూస్) :** ఐనవోలు మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశించారు. ఐనవోలు మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 12వ తేదీన ప్రారంభం అవుతున్న నేపథ్యంలో జాతర నిర్వహణపై తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ రవీందర్‌రావుతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ... జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జాతరలో వైద్య సేవలు అందించాలని, వివిధ ప్రాంతాల నుండి జాతరకు ప్రత్యేక బస్సులను నడిపించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని, అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలన్నారు. రోడ్ల మరమ్మతు చేపట్టాలని, రోడ్లకు ఇరువైపుల పెరిగిన చెట్లను తొలగించాలన్నారు. మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖల ఆధ్వర్యంలో నిరంతర పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలన్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసులు పటిష్ట బందోబస్త్ నిర్వహించాలని అన్నారు. పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. ఆలయంలో శాశ్వత నిర్మాణాలకు నిధులు తీసుకువస్తానని, చారిత్రక ఆలయం కాబట్టి పురావస్తు అధికారులతో మాట్లాడి అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆలయ కమిటీ కూడా ఏర్పాటైందని నాగరాజు పేర్కొన్నారు. అంతకముందు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య, గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అధికారులు, నాయకులతో కలిసి మల్లికార్జునస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఐనవోలు క్రాస్ వద్ద కొత్తగా నిర్మించిన స్వాగత తోరణంను ఎమ్మెల్యేతో కలిసి జాతర చైర్మన్ ప్రారంభించారు.

# అత్యవసర సేవలను అందుబాటులో ఉంచుతాం





**- రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు**






**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, జనవరి 07(నినాదం న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర సేవలను అందుబాటులో ఉంచేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం కొయ్యూరు గ్రామంలో మంగళవారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన అంబులెన్స్‌ను, అంగన్వాడీ సూపర్ వైజర్లు కు ఈసిఐఎల్ సీఎస్ఆర్ నిధులతో ఎలక్ట్రానిక్ స్కూటీలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య రక్షణ కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని, ఇందులో బాగంగా అంబులెన్స్ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. యాస్పిరేషన్ బ్లాక్ ప్రోగ్రాంలో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడి సూపర్వైజర్లకు ఎలక్ట్రానిక్ స్కూటీలు పంపిణీ చేయడం జరుగుతుందని, తద్వారా అంగన్వాడి సిబ్బంది సేవలను మరింత మెరుగుపరచేందుకు అవకాశం ఉందన్నారు. జిల్లాలోని రెండు అంగన్వాడీ కేంద్రాల ప్రాజెక్టు పరిధిలోని సూపరవైజర్లుకు స్కూటీ లు అందచేస్తున్నట్లు తెలిపారు. మల్హార్ మండలానికి 5, భూపాలపల్లికి 15 స్కూటీ లు అందచేస్తున్నట్లు తెలిపారు. మల్హార్ మండల పరిదిలో 227 కేంద్రాలున్నాయని అన్ని కేంద్రాలను కవరు చేయాలని ఆయన సూచించారు. అంగన్వాడి పిల్లలకు ఏకరూప దుస్తులను పంపిణీ చేసిన అనంతరం మంత్రి చిన్నారులతో కొద్దిసేపు ముచ్చటించారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణలో అంగన్వాడి కేంద్రాల ప్రాధాన్యతను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారి చిన్నయ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

**లిపలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు..**

కాటారం మండల కేంద్రంలో వివిధ అభివృద్ధి పనులకు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శంఖు స్థాపనలు చేశారు. కాటారం మండల కేంద్రంలో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన మోడల్ కూరగాయల మార్కెట్ నిర్మాణ పనులకు, అదేవిధంగా శ్రీపాద కాలనీలో రూ. 10 లక్షలతో నిర్మించనున్న సైడ్ డ్రైన్ల నిర్మాణ పనులకు, శ్రీ హర్షిత డిగ్రీ కళాశాల నుండి సినిమా హాలు వరకు రూ. 10 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు, వివేకానంద పాఠశాల నుండి అయ్యప్ప గుడి వరకు రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్ పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు.

# మరో వైరస్ విపత్తుకు దారులు తెరుచుకుంటున్నాయా !



గత ఐదేళ్లుగా కరోనా మహమ్మారి మిగిల్చిన గాయాలను ప్రపంచ మానవాళి మరువక ముందే చైనాలో మరో వైరస్ విస్తరిస్తూ అంటువ్యాధిగా పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, బలహీన రోగనిరోధకశక్తిగల వర్గాలపై తన ప్రభావాన్ని చూపుతూ మరో ప్రజారోగ్య విపత్తుగా మారవచ్చని వార్తలు గుప్పుమంటున్న వేళ ఆ వైరస్ ప్రభావాలను, తీసుకోవలసిన జాగ్రత్తలను తెలుసుకోవడం మనకు తప్పనిసరి అవుతున్నది. వైరస్‌ల పుట్టిల్లుగా మారిన చైనాలో కరోనా బయటపడి ప్రపంచ మానవాళిని కుదిపేస్తూ, లక్షల ప్రాణాలను పొట్టన పెట్టుకుంటూ, కోట్ల మందిని ఆసుపత్రుల పాలు చేసింది. అదే తరహాలో నేడు మరో వైరస్ "హ్యుమన్ మెటా న్యూమో వైరస్, హెచ్ఎంపివి"ను చైనా ప్రపంచానికి బహుమతిగా ఇవ్వనుందన్న వార్తలు ప్రపంచ మానవాళిని భయం పెడుతున్న వేళ నేడు భారత్‌లో కూడా కొన్ని రేసులు బయట పడడం కొంత కలవర పెడుతున్నది. భారత కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వర్గాలు హెచ్ఎంపివి వైరస్ వ్యాప్తి, ప్రభావాలను నిశితంగా పరిశీలిస్తూ దేశ ప్రజల్లో ధైర్యాన్ని నింపే ప్రయత్నాలు చేస్తున్న వేళ దాని వ్యాప్తి, వ్యాధి లక్షణాలు, నివారణ పద్ధతులు తెలుసుకోవలసిన అగత్యం ఏర్పడింది.

హెఎంపివి రోగ లక్షణాలు:

హెచ్ఎంపివి అంటువ్యాధి ప్రభావంతో 14 ఏండ్ల లోపు, ముఖ్యంగా 5 ఏండ్ల లోపు పిల్లల్లో తీవ్రమైన శ్వాస సంబంధ సమస్యలు ఉత్పన్నం అవుతున్నట్లు గమనించారు. ఈ వైరస్ సోకిన వ్యక్తుల్లో దగ్గు, జ్వరం, నాసల్ కంజెషన్(ముక్కు దిబ్బడా), శ్వాస తేలికగా ఆడకపోవడం, గొంతు నొప్పి, ఇతర శ్వాస ఇబ్బందులు, బ్రాంకైటిస్, న్యుమోనియా లాంటి అనారోగ్య లక్షణాలు బయట పడుతున్నట్లు గమనించారు. తొలి సారి రెండు దశాబ్దాల క్రితం 2001లో నెథర్‌ల్యాండ్స్‌లో కనుగొన్న ఈ వైరస్ కేసులు 2011-12లో అమెరికా, కెనడా, యూరోప్ దేశాల్లో కూడా నమోదు అయినట్లు తెలుస్తున్నది. "న్యూమోవిరిడే" కుటుంబానికి చెందిన "సింగిల్-స్ట్రాండెడ్ (ఏక చిక్కుకుపోయిన) ఆర్ఎన్ఏ (రైబో న్యూక్లిక్ ఆసిడ్)" శ్వాస సంబంధ వైరస్ ఒక ఏడాది లోపు వయస్సు కలిగిన చిన్నారుల్లో కూడా గమనించడం జరిగింది. ఈ వైరస్ వ్యాప్తి గురించి వెంటనే భయపడవలసిన అవసరం లేదని వైద్య వర్గాలు భరోసా ఇస్తున్నప్పటికీ కరోనా మహమ్మారి చేదు అనుభవం మానవాళిని భయకంపితులను చేస్తున్నది. హెచ్ఎంపివి వైరస్ చికిత్సకు ప్రత్యేకమైన "ఆంటీ-వైరల్ డ్రగ్స్ లేదా టీకా మందు" నేడు అందుబాటులో లేవని, అన్ని వయస్సుల వారికి ఈ వైరస్ సోకే అవకాశం ఉందని తెలుపుతున్నారు. ఫ్లూ-లాంటి అనారోగ్య సమస్యలు బయట పడుతున్న ఈ వేళల్లో ఈ వైరస్ సోకిన 3 నుంచి 6 రోజుల్లో తన ప్రభావాన్ని చూపవచ్చని వివరిస్తున్నారు.

హెచ్ఎంపివి సులభంగా సోకే వైరస్ అంటువ్యాధి:

హెచ్ఎంపివి వైరస్ ఒకరి నుంచి మరొకరికి సులభంగా వ్యాప్తి చెందుతున్నట్లు గమనించారు. హెచ్ఎంపివి సోకిన వ్యక్తులు దగ్గడం, తుమ్మడం ద్వారా తుంపర్ల రూపంలో మరొకరికి సోకుతుంది. వైరస్ సోకిన వ్యక్తి నుంచి బయట పడే ద్రవాలను లేదా వ్యక్తులను ఇతరులు తాకడం. పీల్చడం, కరచాలనం చేయడం, ఆ ద్రవాలు పడిన ప్రదేశాలను ఇతరులు తాకడం, వారి ముక్కు/నోరు/నేత్రాలను తాకడం మొదలైన కారణాలతో హెచ్ఎంపివి ఇతరులకు సోకుతుంది. ఈ విషయాలను గమనిస్తూ కరోనా కాలంలో పాటించిన నియమనిబంధనలను (భౌతిక దూరాలు పాటించడం, క్వారంటైన్, మాస్కులు, సానిటైజర్లు) కూడా ఇప్పుడు పాటించవలసి వస్తుందని వైద్యులు సూచిస్తున్నారు. శీతల వాతావరణంలో సులభంగా వ్యాప్తి చెందగల హెచ్ఎంపివి వైరస్ వ్యాప్తి భారత్ లాంటి ఉష్ణోగ్రతలు అధికంగా ఉండే దేశాల్లో కొంత నెమ్మదిగా విస్తరించవచ్చని అంటున్న విషయాలు మనకు కొంత ఊరటను కలిగిస్తున్నాయి. ఇప్పటికీ ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎలాంటి హెచ్చరికలు చేయలేదని, అంత భయపడవలసిన ప్రమాదం ఏదీ లేదని వైద్య ఆరోగ్య వర్గాలు ధైర్యాన్ని అందిస్తున్నారు. అయినప్పటికీ "వ్యాధి చికిత్స కన్న వ్యాధి నివారణ మిన్న" అనే నినాదాన్ని గుర్తుంచుకొని మన జాగ్రత్తల్లో మనం ఉందాం, మన ఇంట్లోని పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల విషయంలో జాగ్రత్తగా ఉందాం. చేతులు కాలక ముందే ఆకులు సిద్ధం చేసుకుందాం, ప్రమాదం విరుచుకుపడక ముందే జాగ్రత్తలు తీసుకుందాం.

**- డా: బుర్ర మధుసూదన్ రెడ్డి, 9949700037**

# విశ్వవ్యాప్తం అయిన కలుషితం, కల్తీని నియంత్రించ లేమా.....!

ఈ సృష్టిలో నింగి నేల ఎంత ప్రధానమో గాలి నీరు కూడా అంతే ముఖ్య మైనవి. ఈ భూమిపై నేడు కలుషితం లేని నీరు లేదు గాలి లేదు ఎందుకంటే పెరిగిన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంలో కొత్త వస్తువు తయారు చేయాలంటే దాని నుండి వచ్చే వ్యర్థాలు నదులు, సముద్రాలు, గాలిలో కలుస్తూ మొత్తం కలుషితం అవుతున్నాయి. రోజు రోజుకు ఓజోన్ పొర కూడా క్షీణిస్తుంది. గాలిలో ఆక్సిజన్ శాతం తగ్గుతుందని పర్యావరణ నిపుణులు తెలుపుతు న్నారు. దేశంలో ఆహార పదార్థాల విషయానికి వస్తే పిల్లలు తాగే పాల నుండి మాంసకృత్తుల వరకు మొత్తం కల్తీ జరుగుతుంది. ప్రస్తుతం పుడ్ సేఫ్టీ అధికా రులు చేస్తున్న తనిఖీలలో హోటల్స్, రెస్టారెంట్ లలో కల్తీ ఆహార పదార్థాలు వాడుతున్నట్లు బయట పడుతుంది. నాణ్యత లేని ఆహార పదార్థాలు తిని ప్రజలు అస్తవ్యస్తకు గురయ్యే ప్రమాదం ఉందని దీంతో పాటు దీర్ఘకాల వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని వైద్య నిపుణులు తెలుపుతున్నారు. కావున సంబంధిత అధికారులు నిరంతరము తనిఖీలు చేస్తూ సాధ్యమైనంత వరకు కల్తీని నియంత్రించాలని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. కల్తీ ఆహార పదార్థాలు తయారు చేసే కంపెనీలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన మైన చర్యలు తీసుకోవాలని సూచిస్తూ ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందుబాటులో ఉండే చూడాలి. నేడు ఫ్యాక్టరీలు, ఇంధనాల నుండి వచ్చే వాయు కాలుష్యాన్ని నివారించడానికి ప్రత్యామ్నాయంగా సోలార్, ఎలక్ట్రానిక్ వాహనాలను వాడుతూ కాలుష్య నియంత్రణకు సహకరించాలి. ఆహార కల్తీ అనేది ఆహార పదార్థాలు లేదా పానీయాలలో కలుషితాలను చేర్చి, పదార్థ పరి మాణాన్ని పెంచడానికి, వస్తువుల ధరను తగ్గించడానికి నాణ్యత లేని వాటిని వాడుతున్నారు. భారతదేశంలో కలుషితం, కల్తీ ప్రధాన సమస్యగా మారింది. ఇది ఆహారం యొక్క నాణ్యతను తగ్గిస్తూ మానవులు, జంతువులలో తీవ్రమైన అనారోగ్యాలకు మూల కారణం అవుతుంది. ఈ సమస్యలను అరికట్టడానికి ఇంకా కొత్త చట్టాలను తీసుకు వస్తూ ఉన్నటువంటి చట్టాలను తప్పక అమలు చేస్తే కొంత వరకైనా కాలుష్యాన్ని కల్తీని అరికట్టవచ్చు. భారతదేశంలో 1899 నుండి ఆహార కల్తీ చట్టాలు చట్టంలో ఉన్నాయి. ఇది స్వాతంత్ర్యానికి పూర్వం కాబట్టి, రాష్ట్రాలు మరియు ప్రావిన్సులు ఆహార కల్తీని నిరోధించడానికి వారి స్వంత నియమాలు నిబంధనలను కలిగి ఉన్నాయి. రాష్ట్ర లేదా ప్రావిన్స్ - నిర్దిష్ట చట్టాలు ఏ విధమైన ఏకరూపత లేని అనేక చట్టాలు నిబంధనలు న్నాయి. ఈ చట్టాలు అంతరాష్ట్ర ఆహార ప్రచార రవాణాకు అడ్డంకిగా మారిం ది. ఈ చట్ట, నిబంధన విశ్లేషణ శిక్ష అమలు ప్రమాణాల పద్ధతులు మధ్య వ్యత్యాసం ఉంది. ఇది ఆహార కల్తీని నిరోధించడానికి కేంద్రంగా వ్యవస్థీకృత చట్టాని తీసుకురావడానికి దోహద పడింది. 1943లో భారత ప్రభుత్వం ఆహార కల్తీ కమిటీని ఆమోదించింది. కమిటీ ఆహార కల్తీకి సంబంధించిన అంశాన్ని అధ్యయనం చేసి సమీక్షించి కేంద్ర చట్టానికి సలహా ఇచ్చింది. ఆ విధంగా ఆహార కల్తీ నిరోధక చట్టం (%ాఖీూ%) చివరకు 1954లో ఆమోదించింది. భారతదేశం మొత్తం ఆహార కల్తీ నిరోధక చట్టం 1954 లో విస్తరించింది. ఈ చట్టం 1955 జూన్ 15 నుండి అమలులోకి వచ్చింది. ఈ చట్టం కల్తీని నిర్వచిస్తూ కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వం అధికారిక గెజిట్‌లో తెలియజేయడం ద్వారా అధికారిక ప్రతినిధిని నియమించవచ్చు. పుడ్ సేఫ్టీ అధికారులు గుర్తించిన కల్తీని ప్రయోగశాలకు పంపడం జరుగుతుంది. ఆహార కల్తీ అనేది వివిధ కారణాల వల్ల జరుగుతుంది. ఆహార ఉత్పత్తులకు విదేశీ లేదా నాసిరకం పదార్థాలను ఉద్దేశపూర్వకంగా చేర్చడం వల్ల మిక్సింగ్, ప్రత్యామ్నాయం, ప్యాకేజింగ్ మెటీరియల్‌లో నాసిరకం నాణ్య తను దాచడం, కుళ్ళిన ఆహారాన్ని అమ్మకానికి పెట్టడం, తప్పుగా బ్రాండ్ చేయడం లేదా తప్పుడు లేబుల్‌లను ఇవ్వడం వంటి అనేక రూపాల్లో కల్తీ జరుగుతుంది. ఆహార పదార్థాల నాణ్యతను గుర్తించడానికి అనేక విశ్లేష ణాత్మక పద్ధతులను తీసుకు వచ్చారు క్రోమాటోగ్రఫీ, స్పెక్ట్రోస్కోపీ, ఎలక్ట్రానిక్ సెన్సార్లు వంటివి ఉపయోగిస్తారు. కల్తీ ఆహారం యొక్క పరిధి స్థాయిని అర్థం చేసుకోవడానికి సంక్షిప్తమైన వివరణాత్మక సమాచారాన్ని అందిస్తుంది. ఆహార కల్తీకి సంబంధించిన కారణాలు ప్రమాదాలు గురించి పూర్తి స్థాయిలో చర్చిస్తుంది. కల్తీ ఆహార ఉత్పత్తులను తీసుకోవడం వల్ల ప్రజలకు కలిగే నష్టాన్ని గుర్తించి నిరోధించడం జరుగుతుంది. ఆహార కల్తీపై పుస్తకాలు, నియంత్రణ, మార్గదర్శకాలు, కథనాలు, నివేదికలను విమర్శనాత్మకంగా విశ్లేషిస్తారు. ఆహార కల్తీని ఎదుర్కోవడానికి సంబంధించిన సవాళ్లు సూచిస్తూ సమీక్ష తదనతరం కీలక ఫలితాలను అంచనా వేస్తుంది. ఈ సమీక్షలో ఆహార కల్తీకి సంబంధించిన అనేక కారణాలు ఆరోగ్య ప్రభావాలు ఉంటాయి. ఆహార కల్తీని గుర్తించడానికి విశ్లేషణాత్మక పద్ధతులు కూడా క్లుప్తంగా నమోదు చేయబడ్డాయి. అదనంగా నియంత్రణ చర్యలు సాంకేతిక పురోగతిని వినియో గదారుల అవగాహన కలయిక ద్వారా ఆహార కల్తీని పరిష్కరించాల్సిన ఆవశ్య కతను సమీక్ష నొక్కి చెప్పింది. కల్తీ ఆహ?రం వల్ల క్యాన్సర్, కాలేయ వ్యాధి, హృదయ సంబంధ వ్యాధులు, మూత్రపిండాల వ్యాధి మరియు నాడీ వ్యవస్థ సంబంధించిన వంటి అనేక దీర్ఘ కాల వ్యాధులకు కారణమవుతుంది. ఇలాం టి ఎన్నో సమస్యలు ఉత్పనం అవుతున్నాయి కాబట్టి ఆహార భద్రతను నిర్ధారిం చడం అనేది సంబంధిత అధికారుల భాధ్యత. ఆహార పదార్థాల నాణ్యతకై క్రమం తప్పకుండా తనిఖీ చేయడం వలన కొంత వరకైనా మార్పు తీసుకు రావచ్చు. కల్తీ ఆహార పదార్థాలు నిత్యం మార్కెట్‌లోకి వస్తున్నాయి. వివిధ పదార్థాల తయారీలో కనీస నాణ్యత ప్రమాణాలు పాటించకుండా తయారీ తేదీ చివరి తేదీ లేకుండానే మార్కెట్ లో అమ్ముతున్నారు. నేడు జీవ నదులైన గోదావరి, తుంగభద్ర, కృష్ణ, కావేరి వంటి నదులు వ్యర్థాలతో నిండిపో యాయి అదే నీరును శుద్ధి చేసి త్రాగునీరుగా వాడుతున్నాము. పెద్ద పెద్ద ప్యాక్టరీల నుండి వచ్చిన వ్యర్థాలను నదులలో కలుపుతున్నారు అలా కలువ కుండా యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి. ఎక్కువ మొత్తంలో కలుషిత నీటిని వ్యవసాయానికి వాడుతున్నారు.

దీంతో పంట దిగుబడి తగ్గడమే కాకుండా నాణ్యత కోల్పోతుంది. సముద్ర తీరాల వెంట కూడా సందర్శకులు వాడిన కవర్లు, వ్యర్థ పదార్థాలు ఎక్కడ అంటే అక్కడ వేస్తున్నారు సముద్ర తీర ప్రాంతాలు కూడా మన వంతుగా సాధ్యమైనంత వరకు ప్లాస్టిక్ కవర్లు వాడకుండా స్వదేశీయులు తయారు చేసిన బట్ట సంచులను ఉపయోగిస్తూ చేతి వృతుల వారు తయారు చేస్తున్న మట్టి పాత్రలు, వెదురు బొంగుతో తయారు చేసిన బుట్టలు వాడుతూ వారి ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహిస్తూ పర్యావరణాన్ని పరిరక్షిద్దాం. ఆనాడు గాంధీ చెప్పినట్లు స్వదేశి వస్తువులను మాత్రమే ఉపయోగిద్దాం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కలుషితం, కల్తీపై నియంత్రణకు కఠినమైన నిబంధనలు తీసుకువచ్చి సమర్థవంతంగా అమలు చేసినప్పుడే కొంత వరకైన నియంత్రించి సకల జీవరాసులను కాపాడగలము.

**మిద్దె సురేష్, కవి, వ్యాసకర్త 9701209355**

# ఆర్ఎస్ఎస్ దిశగా యువత ఆసక్తి



విలక్షణమైన సంస్కృతి, సాంప్రదాయాలకు చిరునామాగా భారత్ ఎంతో ప్రత్యేకతను సంతరించుకుంది. కర్మభూమి గా,వేద భూమి గా విభిన్నమైన లక్షణాలను కలిగి ఉన్న అఖండ భారతం మనది. భారతదేశానికి స్వతంత్రం సాధించడానికి ఎందరో మహా పురుషులకు జన్మభూమిగా మారిన పరమ పవిత్రమైన నేల. అలాంటి మహా పురుషులలో డాక్టర్ కేశవ్ బలరాం హెడ్గేవర్ ఒకరు. ఈ మహానీయుడు అటు స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొంటూనే స్వాతంత్ర్య సాధించిన అనంతరం భారతదేశాన్ని ఏ విధంగా రక్షించుకోవాలని వినూత్నమైన ఆలోచనలు చేసేవారు. భారతదేశం యొక్క సనాతన ధర్మం,సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించుకోవడంలో ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉండాలని ఒక మేధోపరమైన ఆలోచన నుండి జనించింది రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్ యస్ యస్). 1925 సెప్టెంబర్ 27న ఆరుగురు సభ్యులతో నాగపూర్ లోని చిన్న మైదానంలో విజయదశమి రోజు సంఘాన్ని స్థాపించారు. దేశ చరిత్రలో భాగమైన ఈ సంస్థ మూలాలు మన తెలుగు నేలలో ఉన్నాయని చాలామందికి తెలియకపోవచ్చు. కేశవ్ బలరాం హెడ్గేవర్ జన్మస్థలం బోధన్ తాలూకలో కందకుర్తి అనే చిన్న గ్రామం. హెడ్గేవర్ వాళ్ళ కుటుంబం తొలినాళ్లలో ఇక్కడే ఉండేవారు. కాలక్రమేణ వీరి కుటుంబం మహారాష్ట్రలోని నాగపూర్ లో స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. సాంప్రదాయ కుటుంబంలో జన్మించి చిన్నతనం నుండి భారతదేశం దాని యొక్క సనాతన ధర్మం ,హైందవ సాంప్రదాయాలు గురించి తెలుసుకున్నారు. ఉన్నత విద్య పూర్తయిన తర్వాత 35 ఏళ్ల వయసులోనే బ్రిటిష్ వాళ్ల ఆకృత్యాలను విమర్శిస్తూ వచ్చారు. స్వామి వివేకానంద, అరబిందో లాంటి హిందూ సామాజిక ఆధ్యాత్మిక సంస్కర్తల భావజాలానికి ఆకర్షితులయ్యారు. 1921లో ఒక ఏడాది పాటు జైలు శిక్ష అనుభవించారు. హిందూ మహాసభలో సభ్యుడిగా చేరి చాలా కాలం పాటు అందులో కొనసాగారు. భారతీయులపై జరుగుతున్న అన్యాయాలను ఎదిరించడానికి స్వయంగా సేవ చేయగల ఆలోచనలు కలిగిన వాళ్లను ఏకం చేయడం కోసం ఆర్ఎస్ఎస్ ను బలోపేతం చేయడానికి శ్రీకారం చుట్టారు. దాదాపు 99ఏళ్ల క్రితం ఆర్ఎస్ఎస్ ఆవిర్భంలో మొదటగా భయ్యాజీ థానే, బావురావ్ దేవారన్, బాలసాహేబ్ దేవారన్, వెంకటప్ప పాట్కీ,అప్పాజీ జోష్ అనే ఆరుగురు సభ్యులుగా ఉన్నారు. నాడు ఆరుగురు సభ్యులతో మొదలైన సంస్థ నేడు సుమారు 50 లక్షలకు పైగా స్వయంసేవకుతో వెలుగొందుతుంది. భారతదేశ నైతిక ,సాంస్కృతిక , ఆధ్యాత్మిక ,సాంప్రదాయాలను సంరక్షించడమే ఈ సంస్థ ప్రధాన ఆశయం. ఇందులో భాగంగా హైందవాన్ని ఒక మతంగా కాకుండా ఒక జీవన విధానంగా ఈ సంస్థ భావిస్తుంది. భారతదేశ జాతిని, భారత దేశ ప్రజలను భరతమాతగా భావించి వారికి విశేషమైన సేవలు అందించడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం. ఈ సంస్థకు గుర్తుగా కాషాయ జెండాను ఎంచుకున్నారు. ఈ సంస్థ సర్వోన్నత నాయకత్వాన్ని సర్ సంఘ్ చాలక్ గా పేర్కొంటారు. సంఘ్ స్థాపించినప్పటి నుండి 1940 వరకు సర్ సంఘ్ చాలక్ గా డాక్టర్ జీ కొనసాగారు. ఇప్పటివరకు ఆరుగురు సర్ సంఘ్ చాలక్ లుగా తమ సేవలందించారు. వారిలో 1993 సంవత్సరంలో మధుకర్ దత్తాత్రేయ దేవారవ్ దాదాపు రెండు దశాబ్దాలుగా సర్ సంఘ్ చాలక్ తమ సేవలను కొనసాగించారు. తదనంతరం రాజేంద్ర సింగ్ 2000 సంవత్సరం వరకు ఆర్ఎస్ఎస్ సర్ సంఘ్ చాలక్ గా పూర్తి సమయాన్ని కేటాయించారు. ఆ తర్వాత 2000 సంవత్సరం నుండి 2009 వరకు సుదర్శన్ జీ తర్వాత 2009మార్చి21 నుండి మోహన్ భగవత్ సర్ సంఘ్ చాలక్ గా కొనసాగుతున్నారు. 1928 సంవత్సరంలో దాదాపు 99 మంది యువకులు ఆర్ఎస్ఎస్ భావజాలానికి ఆకర్షితులై సంఘంలో చేరడం జరిగింది. అప్పుడు డాక్టర్ జీ ఒక పవిత్రమైన ప్రార్థనను వారికి బోధించడం జరిగింది. అదే ప్రార్థనను నేటికి ఆర్ఎస్ఎస్ అనుసరిస్తూ వస్తుంది. ఆర్ఎస్ఎస్ అంటే గుర్తుకు వచ్చేది తెల్లని చుక్క, నల్లని టోపీ కాకి రంగు నిక్కర్ ,తోళు బెల్టు కానీ మారుతున్న కాలానికి అనుగుణంగా నిక్కరు స్థానంలో ప్యాంట్ తీసుకురావడం జరిగింది. ఈ ప్రయాణంలో ఆర్ఎస్ఎస్ ఎన్నో పదుల సంఖ్యలో దాని అనుబంధ సంస్థలను స్థాపించింది. అందులో ప్రధానంగా దేశ రాజకీయాల్లో చరిత్ర సృష్టిస్తున్న భారతీయ జనతా పార్టీ ఒకటి బజరంగ్ దళ్ , విశ్వహిందూ పరిషత్,అఖిలా భారతీయ విద్యార్థి పరిషత్ ఇలా మొదలైన సంస్థలు దాని క్షేత్రంగా కార్యకలాపాలు కొనసాగిస్తూ ఉన్నాయి. వీటన్నిటినీ కలిపి సంఘ్ పరివార్ సంస్థలు అంటారు. భారతీయ ప్రాచీన సాంప్రదాయాలను రక్షించడంలో భాగంగా స్వయంసేవకులు నిస్వార్ధంగా సేవ చేయడం ఈ సంస్థ గొప్ప లక్షణం. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ను అనేక వివాదాలకు కేంద్ర బిందువుగా అభివర్ణించిన సంఘ్ మాత్రం రాళ్లను,పూలను సమానంగా స్వీకరిస్తూ క్రమశిక్షణతో ఒక బలమైన ఆత్మవిశ్వాసంతో అనునిత్యం సేవలో ముందుకు నిలుస్తూ ఉండడం ఈ సంస్థ గొప్పతనం. స్వాతంత్ర ఉద్యమంలో అత్యంత కీలక ఘట్టమైన క్విట్ ఇండియా ఉద్యమంలో కూడా ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ఉండడం చాలా గొప్ప విషయం. 1938 సంవత్సరం డిసెంబర్ నాగపూర్ ఆర్ఎస్ఎస్ శిక్ష వర్గాలో స్వాతంత్ర్య సమరయోధుడు వీరసావర్కర్ పాల్గొనడం జరిగింది. ఆ ఏడాది బాంబే ప్రెసిడెన్సీ ప్రభుత్వ ఉద్యోగులు సంఘ్ నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొన వద్దాని ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. అదే సమయంలో డాక్టర్ జీ హైదరాబాద్ లో నిజాం పాలకులకు వ్యతిరేకంగా హిందూ యువక్ పరిషత్ ను స్థాపించి భాగ్యనగర్ విముక్తి సంగ్రహ్ పేరుతో ఉద్యమించడం జరిగింది. ఆర్ఎస్ఎస్ దేశంలో ఏ మూలన విపత్తు సంభవించిన సహాయం చేయడంలో ఆపద్బాంధవులా ఉంటుంది. వరదలు, భూకంపాలు, దాడులు, అల్లర్లు ఇలా ఎలాంటి ఆపదలు వచ్చిన సమయంలో సేవ చేయడం కోసం అహర్నిశలు పాటుపడు తుంది. దేశంలో జరిగే ఆకృత్యాలను, విపత్కర సంఘటనలను ముందే పసిగట్టి ప్రభుత్వాలకు తమ సలహాలను తెలియజేస్తుంది. దేశ ప్రజల సంక్షేమానికి దేశ రక్షణకై తీసుకోవాల్సిన చర్యల గురించి అవలోకనం చేసి సూచనలు చేస్తుంది. ఆర్ఎస్ఎస్ అనేది ఒక కరడు కట్టిన హిందూ భావజాలం కలిగిన సంస్థగా కొందరు ప్రచారం చేసిన అది భారతదేశ ఖ్యాతిని,ఘన కీర్తిని కాపాడుటలో తన వంతు కృషి చేస్తుంది. బాబ్రీ మసీద్ కూల్చివేత, గాంధీ హత్య ఇలా అనేక వివాదాలకు కేంద్ర బిందువు అని చెప్పిన చాలామందికి ఇది ఒక ఆరాధ్య దైవం. ఆర్ఎస్ఎస్ అనేది సేవా భారతి పేరా దాదాపు రెండు లక్షలకు పైగా సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తుంది. 1946 ఆగస్టు 16 కలకత్తాలో రెండు వర్గాల మధ్య ఉచకోత జరిగినప్పుడు ఎంతో సహాయ సహకారాలు అందించింది. 1947 జూన్ 3 దేశవిభజన సమయంలో అల్లర్లు జరిగి పంజాబ్ ,బెంగాల్ సరిహద్దు రాష్ట్రంలో అనేక దాడులు జరిగాయి అప్పుడు 3 వేలకు పైగా సహాయ శిబిరాలు ఏర్పాటు చేసి సంఘ్ తన ఔదార్యాన్ని చాటుకుంది. 1952 సంవత్సరం దేశంలో గో హత్యను నిషేధించాలని దాదాపు కోటి మందికి పైగా సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టి ప్రభుత్వాలకు పంపింది. 1954లో పోర్చుగీసులో దాద్రా హవేలీ నగరం విముక్తికై పోరాటాన్ని చేసింది. 1955 లో పోర్చుగీసు ఆధీనంలో ఉన్న గోవా విముక్తి కూడా అలుపెరుగని పోరాటానికి నాంది పలికింది. 1966 సంవత్సరంలో బీహార్ ప్రాంతంలో కరువుతో తల్లడిల్లుతున్న ప్రాంతాల ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందించింది. 1977 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ లో పెను తుఫాను సంభవించినప్పుడు తన శక్తిని మించి సహయ, సహకారాలు చేపట్టింది. 2001 గుజరాత్ భూకంపం విపత్తులో కూడా ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ముందుండి సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఆర్ఎస్ఎస్ అనేది కేవలం ఒక హిందుత్వ సంస్థని ముద్రవేసిన కొందరి అతి మేధావుల మాటను తిప్పికొట్టేలా సంఘ్ అద్వితీయమైన కార్యాచరణలో ముందుంటుంది. భారతీయత, సేవగుణంతో సంఘ్ ఎల్లప్పుడూ శ్రమిస్తూనే ఉంటుంది. భారతీయుడు సాటి భారతీయునికి ఎప్పుడూ పరాయివాడు కాదని నమ్మి అందరిని సంఘటితం చేసి ఒకేతాటి మీదికి తీసుకురావడం కోసం ఆర్ యస్ యస్ అవిరళంగా కృషి చేస్తుంది. దేశంలో ఎలాంటి క్లిష్ట పరిస్థితులు ఉన్న తమ శక్తి సామర్థ్యలమేరా సేవ చేయడంలో వెనకడుగు వేయకా ఆదర్శంగా నిలుస్తుంది. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రధానంగా భావించేది శాఖ. ప్రతిరోజు శాఖలో ఒక వ్యక్తి యొక్క నిర్మాణం కోసం ఉపయోగపడే ప్రతి అంశాన్ని చేరువ చేయడం జరుగుతుంది. ఒక వ్యక్తి పురోగతి సాధించాలంటే మానసికంగానే కాదు భౌతికంగా శారీర ధారుడ్యం కలిగి ఉండాలనేది ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాల్లో ఒక భాగం. అందు కోసం వివిధ రకాల వ్యాయామం తప్పనిసరి. దేశభక్తి భావజాలం,జాతీయత అంశాలపై నిరంతరం యువతను జాగృత పరిచే నిస్వార్థమైన సేవకు మారుపేరు ఆర్ఎస్ఎస్. ఆర్ఎస్ఎస్ లోకి అన్ని వర్గాల వారు ఆహ్వానితులే కానీ వారి ఎజెండా మాత్రం దేశభక్తి, సేవ గుణం, క్రమశిక్షణ కలిగి ఉండడం. దేశ పురోగతిలో ఆర్ఎస్ఎస్ ఎన్నో అంశాల్లో జరగని ముద్రవేసి క్రమశిక్షణ అంటే ఆర్ఎస్ఎస్. ఆర్ యస్ యస్ అంటే క్రమశిక్షణ అనే విధంగా ఎంతో మంది మహనీయుల గుర్తింపు పొందింది. ఆర్ఎస్ఎస్ స్థాపించి సుమారు వంద సంవత్సరాలు కావస్తున్నా క్రమంలో ఇంత గొప్పగా ఒక సంస్థ అంతులేని అభిమానాన్ని పొందడం చాలా అరుదుగా చెప్పవచ్చు. ఆర్ఎస్ఎస్ అంటే నేటికీ చాలామందికి తెలియకపోవచ్చు కానీ దాని సేవ మార్గం,దేశభక్తి ,జాతీయత భావజాలం నేటి యువతకు చేరువ చేయడంలో ఆర్ఎస్ఎస్ నిరంతరం శ్రమిస్తూనే ఉంటుంది. నేటి మన ధర్మం మీద మనం ఎంతో ప్రాధాన్యంగా దేవాలయాల మీద ఉన్మాదపూరిత దాడులను నిశితంగా గమనిస్తున్న యువత ఈ పరిస్థితుల్లో మార్పుకై ఆలోచనలు చేస్తుంది. సనాతనధర్మం, దేశభక్తి భావజాలం కలిగిన సంఘ్ వైపు ఆసక్తి చూపుతున్నారు. సంఘ్ కూడా యువత ఆలోచనాలకు అనుగుణంగా శిక్షణా శిబిరాలు నిర్వహించి జాతీయత భావజాలం పట్ల, దేశభక్తి పెట్టు జాగృతం చేస్తూ వస్తుంది.

**వంశీకృష్ణ గౌడ్.బండి(రంగయ్యపల్లి,**
**రేగొండ జయశంకర్ భూపాలపల్లి**

# బంగారు ఆభరణాలు చోరీ చేస్తున్న...నలుగురు దొంగలు అరెస్ట్...

**-14 లక్షల విలువగల 20 తులాల బంగారం, రెండు పురాతన దేవుని విగ్రహాలు, వాచ్ స్వాధీనం**

**-మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన డిఎస్పి శ్రీధర్ రెడ్డి...**





**కోదాడ, జనవరి 7(నినాదం న్యూస్):** విలువైన బంగారు ఆభరణాలు చోరీ చేస్తున్న నలుగురు దొంగలను మునగాల పోలీసులు అరెస్టు చేశారు. కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. మునగాల మండలం పరిధిలోని బరాఖత్ గూడ గ్రామంలో గత ఏడాది ఫిబ్రవరి 2వ తారీఖున గుండు కళావతి ఇంటి తాళం పగలగొట్టి దొంగతనం జరిగింది. 12వ తారీఖున గుండు కళావతి మునగాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు విచారణలో కొనసాగుతుందని తెలిపారు. ఇదే క్రమంలో మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో మునగాల మండల పరిధిలోని జాతీయ రహదారిపై మెద్దుల చెరువు స్టేజి వద్ద మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ తన సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా సూర్యాపేట నుండి కోదాడ వైపుకు వెళుతున్న ఒక లారీని తనిఖీ చేయగా లారీలో డ్రైవర్ ప్రక్కన నలుగురు వ్యక్తులు అనుమానస్పదంగా కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకొని విచారణ చేసినట్లుగా తెలిపారు. విచారణలో భాగంగా గుంటూరు జిల్లాకు చెందిన ఏ 1 నిందితుడు షేక్ బాబావలి, మహబూబ్నగర్ జిల్లాకు చెందిన ఏ 2 వడ్డే ప్రవీణ్ కుమార్, మహబూబ్నగర్ జిల్లాకు చెందిన ఏ 3 సిరికొండ మహేష్, నల్లగొండ జిల్లా కేతపల్లి మండలానికి చెందిన ఏ 4 నిందితుడు ఉర లింగయ్య గుర్తించినట్లుగా తెలిపారు. వీరి వద్ద ఉన్న బ్యాగు తనిఖీ చేయగా బ్యాగులో బంగారు ఆభరణాలు పురాతనమైన పంచలోహ దేవుని విగ్రహాలు ఉన్నాయి వాటిని గుర్తించి స్వాధీనం చేసుకుని నలుగురు నిందితులను పోలీస్ స్టేషన్కు తీసుకువెళ్లి పూర్తిస్థాయిలో విచారణ చేయగా విచారణలో భాగంగా నలుగురు నిందితులు కలిసి 2024వ సంవత్సరంలో ఫిబ్రవరి నెలలో బరకత గూడెంలో దొంగతనానికి పాల్పడి మూడున్నర తులాల బంగారం 20వేల రూపాయలు దొంగతనం చేసి ఒప్పుకున్నట్లుగా తెలిపారు .నలుగురు కలిసి వరంగల్ జిల్లా మామునూరు మండల పరిధిలోని దొంగతనానికి పాల్పడ్డారని, బాబావాలి ,లింగయ్య ఇద్దరు కలిసి నల్గొండ జిల్లా నకిరేకల్ కేతపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు దొంగతనాలు చేశారని తెలిపారు. లింగయ్య తన గ్రామస్తులు రాచరి వెంకన్నతో కలిసి తిప్పర్తి పరిధిలోని పంచలోహ విగ్రహాలు దొంగతనం చేసినట్లుగా తెలిపారు. బాబావాలి, తయబ్, పవన్ కుమార్, లింగయ్య, నరేషులు అయిదుగురు కలిసి వరంగల్ జిల్లా రఘునాథపల్లి పీఎస్ పరిధిలో ఒక దొంగతనానికి పాల్పడ్డట్టుగా, బాబావలి మహేష్ ఇద్దరు కలిసి ఖమ్మం పట్టణంలోని దొంగతనకి పాల్పడ్డాడుగా తెలిపారు నరేష్ ఇద్దరు కలిసి తిరుపతి జిల్లా చంద్రగిరి పిఎస్ పరిధిలో ఒక దొంగతనానికి పాల్పడినట్లుగా ఒప్పుకున్నట్లుగా తెలిపారు. పట్టుబడ్డ దొంగల నుండి మునగాల పిఎస్ పరిధిలో మూడున్నర తులాల బంగారం కేతపల్లి పీఎస్ పరిధిలో నాలుగు తులాల బంగారం, తిరుపతి జిల్లా చంద్రగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో 12.50 తులాల బంగారం, వరంగల్ జిల్లా రఘునాథపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చేత గడియారం, తిప్పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు పంచలోహ పురాతన విగ్రహాలను స్వాధీనం చేసుకుని నలుగురుని అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లుగా తెలిపారు ఈ గ్యాంగును పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన సిసిఎస్ సిఐ ఎం శివకుమార్ , హెచ్ సి సిహెచ్ వెంకన్న, హెచ్ సి సి హెచ్. శ్రీనివాస్ ,హెచ్ సి ఎం .గురుస్వామి ,మల్లేష్ ఆనంద్ ,సతీష్ లను జిల్లా ఎస్పీ అభినందించినట్లుగా డిఎస్పీ తెలిపారు . మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ కు వారి సిబ్బందికి రివార్డులు ఇవ్వనట్లుగా తెలిపారు.

## పువ్వులను అందిస్తూ... క్షేమంగా ఉండాలని కోరుతూ...

**వినూత్నంగా రోడ్డు భద్రత నియమాలపై పోలీసుల అవగాహన**



**కోదాడ, జనవరి 7, (నినాదం న్యూస్) :** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా మండల పరిధిలోని నల్లబండగూడెం వద్ద గల అంతర్రాష్ట్ర రవాణా శాఖ చెక్పోస్ట్ వద్ద వాహనదారులకు డ్రైవర్లకు వినూత్న పద్ధతిలో నియమాలను పాటించాలంటూ అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి సురేష్ రెడ్డి పాల్గొని కారు డ్రైవర్లు తప్పనిసరిగా సీటు బెల్టును ధరించాలని కోరుతూ, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని కోరుతూ వారికి పువ్వులను అందజేయడం జరిగింది భద్రతా నిబంధనలు పాటించడం వల్ల ప్రమాదాలను తగ్గించుకోవచ్చని ఆయన సూచించారు ఒక వ్యక్తి లేదా వ్యక్తులు వాహనాలు నడిపే సమయంలో చేసే తప్పిదాలు కొన్ని కుటుంబాలను బలిగొంటాయని, అందుకోసం వాహనాన్ని నడిపేవారు అన్ని రకాల జాగ్రత్తలు పాటించాలన్నారు. అదేవిధంగా వాహనాలను వినియోగించే క్రమంలో సంబంధిత ధ్రువపత్రాలను వాహన యజమానులు లేదా డ్రైవర్లు తమ వెంటనే అందుబాటులో ఉంచుకోవాలన్నారు ఇన్సూరెన్స్ను పొల్యూషన్ ధ్రువ పత్రాలను ఎప్పటికప్పుడు రెన్యూవల్ చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ షేక్. రాజ మహమ్మద్, కే.శ్రీనివాస్ అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ సాయి ప్రసాద్, మరియు కానిస్టేబుల్స్ చిన్ని బాబు, దేవేందర్, జానకిరామ్, మరియు ఇతర సిబ్బంది నాగరాజు, రాజకుమార్, సైబుద్దిన్ తదితరులు పాల్గొన్నారు

## విధి నిర్వహణలో డ్రైవర్లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలి



**చింతపల్లి, జనవరి 7 (నినాదం న్యూస్)** డ్రైవర్లు తమ విధి నిర్వహణలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఏ ఎస్ పి. మౌనిక సూచించారు.దేవరకొండ ఆర్టీసీ డిపోలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా మంగళవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రైవర్లు డ్రైవింగ్ చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలనిఅన్నారు .డ్రైవర్లకు సాధారణంగా మానసిక ఒత్తిడి ఉంటుందని, అయినప్పటికీ వాటిని అధిగమించి డ్రైవింగ్ లో జాగ్రత్తలు పాటించి ప్రయాణికులను గమ్య స్థానాలకు సురక్షితంగా చేర్చడమే లక్ష్యంగా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆమె అన్నారు. రోడ్డు ప్రమాదాలు దురదృష్టవశాత్తు ఒకవేళ జరిగితే తమ కుటుంబంతో పాటు, ఎదురుగా వచ్చే వారి కుటుంబాలు కూడా ఇబ్బంది పడాల్సి వస్తుందన్న విషయాన్ని గమనించాలని ఆమె అన్నారు.రోడ్డు భద్రతా సూచనలు ఎప్పటికప్పుడు పాటిస్తూ సురక్షిత డ్రైవింగ్ చేయాలని అన్నారు. డ్రైవింగ్ కు సంబంధించి డిపో అధికారుల నుంచి ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ నిబంధనలు పాటించాలని అన్నారు. ప్రధానంగా మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం తగదని ఆమె సూచించారు.ఆర్టీసీ పట్ల ప్రజలకు, ప్రయాణికులకు పూర్తి విశ్వాసం ఉంటుందని, ఆ నమ్మకాన్ని నిరంతరం కొనసాగించే ప్రయత్నం చేయాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐ నరసింహ, డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు,అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఎంఎఫ్ కృష్ణయ్య, వెల్ఫేర్ బోర్డు మెంబర్స్ పాప రాజు, సమద్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకోవాలి





**చౌటుప్పల్, జనవరి 7 (నినాదంన్యూస్):** విద్యార్థి దశ నుండే రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని చౌటుప్పల్ సీఐ మన్మథకుమార్ ,వెహికల్ ఇన్స్పెక్టర్ ఆనంద్ శ్యాంప్రసాద్లు అన్నారు.రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ట్రినిటి పాఠశాలలో మంగళవారం రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు 18 సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే ద్విచక్ర వాహనాలు నడపాలని సూచించారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించే ఇద్దరూ శిరస్త్రానం ధరించడం ఉత్తమమని అన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధలు పాటించడంతో ప్రమాదాలను నివారించవచ్చునన్నారు. మున్సిపల్ చైర్మన్ వెన్రెడ్డి రాజు మాట్లాడుతూ ట్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో విద్యార్థులు రహదారుల నిబంధనలపై అవగాహన కల్పించడం సంతోషకరమన్నారు. ఈవిధంగా పట్టణంలోని అన్ని పాఠశాలలో నిర్వహిస్తే బాగుంటుందని ఈ అవగాహన వలన ప్రజలందరూ ప్రమాదాలు జరగకుండా ఉంటారని ఆశిస్తున్నానన్నారు. విద్యార్థులను రోడ్డు భద్రతలో భాగస్వాములను చేయాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని త్రినిటీ విద్యాసంస్థలు విద్యాసంస్థల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జీని మంజుల అన్నారు. విద్యాసంస్థల చైర్మన్ కె.వి.బి కృష్ణారావు అధ్యక్షతన జరిగిన ట్రాఫిక్ ఎస్ఐలు కానిస్టేబుల్స్, మండల గాంధీ గ్లోబల్ అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నా తండ్రి ఆస్తి నాకు దక్కకుండా చేశారు



**కోదాడ, జనవరి 7 (నినాదం న్యూస్):** వారసత్వంగా ఉన్న భూమిని కుటుంబ సభ్యులకు సమాచారం లేకుండా దొంగచాటున పట్టా చేసిన అనంతగిరి తహసిల్దార్ హిమబిందుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అనంతగిరి మండలానికి చెందిన నెలకుర్తి ఉషారాణి కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణను కోరుతూ వినతిపత్రం అందజేశారు.వివరాలకు వెళితే మండల పరిధిలోని గొండ్రియాల గ్రామానికి చెందిన నెల్లూరి వీరయ్యకు కొడుకు,కూతురు ఉన్నారు వీరయ్య గత నాలుగు సంవత్సరాల క్రితం చనిపోగా తనపై ఉన్న 12 ఎకరాల భూమిని ఆరు ఎకరాలు కూతురికి వచ్చేటట్లు వీలునామా రాశారు.అట్టి భూమిని అన్న తనకు తెలియకుండా పట్టా చేసేందుకు రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నాడనే విషయం తెలుసుకొని డిసెంబర్ 31 వ తారీఖున తన తండ్రి ఆస్తిలో నాకు వాటా ఉంటుందని తన ప్రమేయం లేకుండా తన తండ్రి ఆస్తిని ఎవరికి పట్టా చేయవద్దని అనంతగిరి తాసిల్దార్ కు ఫిర్యాదు అందజేశారు.కాగా జనవరి 02న సదురు తహసిల్దార్ హిమబిందు ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికెట్లు నెలకుర్తి ఉషారాణిని సభ్యులుగా చేర్చి తనకు ఎలాంటి సమాచారం లేకుండా దొంగతనంగా నెల్లూరు వీరయ్య కొడుకు కొడుకుకు పట్టా చేసిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. లంచానికి లాలూచి పడి వారసురాలికి సమాచారం లేకుండా చేసిన పట్టాను రద్దుచేసి తండ్రి ఆస్తిని తనకు దక్కకుండా చేసిన తహసిల్దార్ హిమబిందుపై చట్టపరమైన చర్యలు తీసుకొని తన తండ్రి ఆస్తిని తనకు అప్పగించాలని ఆర్డీవో ను ఆమె కోరారు....

# త్వరలో రైతు కూలీలకు 12 వేల పథకానికి శ్రీకారం





**సుల్తానాబాద్, జనవరి 07 (నినాదం న్యూస్):** త్వరలో రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల పథకానికి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టు తుం దని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమ ణరావు హామీ ఇచ్చారు.సుల్తానాబాద్ మండలం కనుకుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రామునిపల్లి, కనుకులలో రూర్బన్ పథకం కింద నిర్మించిన గోదాముల ను, సొసైటీ కార్యాలయం విస్తరణ భవనాన్ని మంగళ వారం ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి ప్రారంభిం చారు. అనంతరం ఆయనమాట్లాడుతూ..సుల్తా నాబాద్ మండలం కనుకుల గ్రామం నుండి తొగ ర్రాయి గ్రామం వరకు ఉన్న రోడ్డును త్వరలోనే డ బుల్ రోడ్డుగా విస్తరించి నట్టు చెప్పారు. అలాగే గర్రెపల్లి గ్రామం నుండి కనుకుల, ఓదెల మండలం ఉప్పరపల్లి మీదుగా కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి వరకు ఉన్న అనేక గ్రామాలను కలిపే రో డ్డును డబుల్ రోడ్డుగా అభివృద్ధి చేస్తానని అన్నా రు. నియోజకవర్గంలో తొలి దశలోనే ఇట్టి పనుల ను సుల్తానాబాద్ మండలంలో చేపట్టడం జరుగు తుందన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సం ఘాలకు ధాన్యం కొనుగోలు సెంటర్లను కేటాయిం చి ఆయా సంఘాలను ఆర్థికంగా బోలోపేతానికి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.రైతుల సంక్షేమానికి కూడా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంద ని, ఇందులో భాగంగా రూ. 2 లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్,కటింగులు లేకుండా ధాన్యం కొనుగోలు చేపట్టామని, త్వరలోనే రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12 వేల పథకానికి శ్రీకారం చు ట్టనున్నట్టు చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహ కార అధికారి శ్రీ మాల, పిఏ సిఎస్ అధ్యక్షు రాలు కోట వీణ రాజా మల్లారెడ్డి, ఏఎంసీ చైర్మన్ మిను పాల ప్రకాష్ రావు, సీఈవో బొంగోని శంకర్, తో పా టు పాలక మండలి సభ్యులు, కేడీసీసీబీ డైరెక్ట ర్ శ్రీగిరి శ్రీనివాస్, సుద్దాల సింగిల్ విండో చైర్మన్ మ హిపాల్ రెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు చిలుక సతీష్ , గా జుల రాజమల్లు, మీస సత్యనారాయణ, ఇళ్ళం దుల శ్రీనివాస్, తిప్పరపు సంపత్, లింగయ్య గౌడ్, రాజీ రెడ్డి, సాయి, గడ్డం అనిల్, కాంగ్రెస్ నాయకు లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సేవ పురస్కారం ప్రధానం



**సుల్తానాబాద్, జనవరి 07 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి గ్రామానికి చెందిన వరల్డ్ హ్యూమన్ రైట్స్ పెద్దపెల్లి జిల్లా వైస్ చైర్మన్,సింగరేణి కార్మికుడు, ఐఎన్టీయూసీ నాయ కుడు ఆది కోటేశ్వరరావుకు ప్రజా వీరుడు పండుగ సాయన్న సేవ పురస్కారం లభించింది. ఆది కోటే శ్వరరావు వివిధ రంగాల్లో చేసిన సేవలకు గాను పండుగ సాయన్న సేవా పురస్కారం అందుకు న్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సమాజ సేవకులకు కవులకు కళాకారులకు వివిధ రంగాల్లో విశిష్ట సే వలు అందిస్తున్న వారికి ప్రతి సంవత్సరం ఈ సేవా పురస్కారాన్ని అందిస్తారు. హైదరాబాదులో ని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన కార్యక్రమం లో ప్రొఫెసర్ కోదండరాం, సీనియర్ జర్నలిస్ట్ పా శం యాదగిరి, బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయిని చంద్రశేఖర్ లు ముఖ్య అతిథిగా హాజరై ఆది కోటేశ్వరరావును శాలువాతో ఘనంగా స త్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పలువురు కళాకారులు మహిళా నాయకు రాలు పాల్గొన్నారు.

## గిరిజన గురుకు లాన్ని సందర్శించిన డిపిఓ




**ధర్మారం జనవరి 7 (నినాదం న్యూస్):** ఈరోజు మండలంలో మల్లాపూర్ గ్రామపంచాయతీని జిల్లా పంచాయతీ అధికారి ( మండల ప్రత్యేక అధికారి) సందర్శించి సెక్రిగేషన్ షెడ్డు,నర్సరీ, సానిటేషన్, మంచినీటి సరఫరా ను సందర్శించి ఇంటి పన్ను వసూల్ పై ప్రత్యేకత శ్రద్ధ చూపి మల్లాపూర్ గ్రామంలో గల పెట్రోల్ బంకు యొక్క టాక్స్ రూ.22878/- లు వసూలు చేయడం జరిగింది. అదేవిధంగా మండల కేంద్రంలో గల గిరిజన గురుకుల వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులకు బోధన వసతులను ఇతర సౌకర్యాలు అడిగి తెలుసు కున్నారు .అదేవిధంగా ఈరోజు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా పంచాయతీ అధికారి (మండల ప్రత్యేక అధికారి) వీర బుచ్చయ్య మండలంలోని 29 గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో గ్రామపంచాయతీలో నిర్వహించే అన్ని రకాల పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశంలో డివిజనల్ పంచాయతీ అధికారి వేణుగోపాల్ , మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఐనాల ప్రవీణ్ కుమార్ , మండల పంచాయతీ అధికారి కె. రమేష ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో.రవి పంచాయతీ కార్యదర్శులు మరియు ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## ఓసిపి3 ఆర్వీఆర్ పని స్థలాలను పరిశీలించిన డైరెక్టర్ పిపి, మరియు పా. జి.వెంకటేశ్వర్



**8ఇంక్లైన్ కాలనీ, జనవరి 07, నినాదం న్యూస్ :** ఓసిపి-3 ప్రాజెక్ట్ లో గుత్తేదారు పనులు నిర్వహిస్తున్న ఆర్వీఆర్ పని స్థలాలను సింగరేణి సంస్థ డైరెక్టర్ ప్రాజెక్ట్ ప్లానింగ్, పా జి.వెంకటేశ్వర్ రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. వారు ముందుగా వ్యూ పాయింట్ ద్వారా పని స్థలాలను అలాగే ఆర్వీఆర్ గుత్తేదారు నిర్వహిస్తున్న ఓవర్ బర్డన్ తొలగింపు పని స్థలాలను పరిశీలించారు. ఓవర్ బర్డన్ లక్ష్యాలు వెనుక బడుటకు గల కారణాలను అడిగి తేలుసుకొని, లక్ష్యాలకు అనుగుణంగా ఓవర్ బర్డన్ తొలగింపు పని స్థలాలు పెంచుకోవాలని, యంత్రాల వినియోగం పెంచుకోవాలని గుత్తేదారుకు సూచించారు.వారి వెంట ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య, ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్, జీఎం సేఫ్టీ ఆర్జీ రీజియన్ కెహెచ్ఎన్ గుప్తా, ప్రాజెక్ట్ అధికారి మధుసూధన్, ఓసిపి-3 సర్వే అధికారి నర్సింగారావ్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్ ఇతర అధికారులు మరియు ఆర్వీఆర్ గుత్తేదారు ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## గాంధీ విగ్రహ ఏర్పాటులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



**చౌటుప్పల్,జనవరి7 (నినాదం న్యూస్):** గాంధీ పార్క్ లో ఈనెల 18న ఏర్పాటు చేయనున్న గాంధీజీ విగ్రహ ఏర్పాటులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. యానాల ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు .గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చౌటుప్పల్ మండల శాఖ సర్వ సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్యారాజు సభాధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజి సూచించిన విజ్ఞానాన్ని ప్రజలందరికీ క్షేత్రస్థాయిలో అందేలా కృషి చేస్తామని చెప్పారు. సన్నాహక సమావేశంలో బాల గాంధీ వేషధారణ, చరకా ప్రదర్శన, 500 గాంధీజీ విగ్రహాల ప్రదర్శన ,సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ రకాల స్టాల్స్, మల్కం,యోగ లాంటి కార్యక్రమాలు నిర్వహించాలని, వీటిని ఏర్పాటు చేయడానికి అందరి అభిప్రాయాన్ని సేకరించి చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కేవీబి కృష్ణారావు ,మండల అధ్యక్ష ,కార్యదర్శులు శ్రీమతి వెన్ రెడ్డి సంధ్యారాజు, డాక్టర్ ఉజ్జని మంజుల, కోశాధికారి పోలోజుశ్రీలత , ఉపాధ్యక్షులు బొబ్బిలి సంధ్య మురళి, ప్రతినిధులు నీరజ ,జయ, పద్మావతి, ర%ఖు%ష్నీ రాణి, మమత, రజిత ,ఐలమ్మ, రమాదేవి, అనూష, షామిని, సువర్ణ లక్ష్మి, కీర్తన, నవనీత, శారద, భవాని ,మంజుల చందన, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పట్టపగలే బ్యాగు లాక్కొని పరారీ..

### -వెంబడించి పట్టుకొని దొంగలకు దేహశుద్ధి



**కోదాడ, జనవరి 7 (నినాదం న్యూస్):** పట్టపగలే బ్యాగు తీసుకుని పరారీ అవుతున్న దొంగను పట్టుకొని దేహశుద్ధి చేసిన సంఘటన మంగళవారం కోదాడ పట్టణంలోని శ్రీరంగాపురంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... పని నిమిత్తం బయటకు వచ్చిన వడ్ల వ్యాపారి నుంచి రూ.70వేల బ్యాగ్ను లాక్కొని దొంగ పరారయ్యారు. గోపిరెడ్డి నగర్ నుంచి శ్రీరంగాపురం పారిపోతున్న దొంగను గ్రామస్తులు వెంబడించి పట్టుకున్నారు. ఒకరిని పట్టుకొని దేహశుద్ధి చేయగా మరొకరు పరారయ్యారు. స్థానికులు దేహశుద్ధి చేసిన అనంతరం దొంగను పోలీసులకు అప్పగించారు.

## మీసేవ తనిఖీ...

## నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

### -కోదాడ ఎమ్మార్వో వాజిద్ అలీ..



**కోదాడ, జనవరి 7 (నినాదం న్యూస్):** కోదాడ పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్దగల మీ సేవ కేంద్రాన్ని మంగళవారం తహసిల్దార్ వాజిద్ అలీ తనిఖీ చేశారు.అక్కడ ప్రజలకు రేట్ల చార్ట్ చూసి డబ్బులు చెల్లించాలని సూచించారు. అధి క డబ్బులు అడిగితే సంబంధిత అధికారుల నంబర్లు మీసేవలో ఉంటా యని, వాటికి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. అధిక రుసుము వసూలు చేస్తే స్టేషనరీ తప్పుగా వాడినా మీసేవా సెంటర్ రద్దు చేస్తామని ప్రతీ మీసేవా వారు తప్పనిసరిగా ప్రభుత్వ నియమ నిబంధన లను పాటించాలని ఆదేశించారు.

# మంథని పట్టణ సమగ్ర అభివృద్ధికి చర్యలు





## రూ.24 .05 కోట్లతో నిర్మాణ పనులకు శంకుస్థాపన ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**మంథని టౌన్ జనవరి-07 (నినాదం న్యూస్)**మంథని పట్టణ సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసు కుంటున్నామని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం పట్టణంలో పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ,అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ,,మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమ సురేష్ రెడ్డితో కలిసి తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా రూ. 24 కోట్ల 5 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పట్టణంలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతో పలుఅభివృద్ధికార్యక్రమాలనుచేపడుతున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రూ. 30 కోట్లతో రోడ్లు, డ్రైయిన్ నిర్మాణం చేపట్టామని తెలిపారు. నేడు పురపాలక కార్యాలయం, డంపింగ్ యార్డ్ నందు సేగ్రిగేషన్ షెడ్, కంపోస్ట్ షెడ్, ఆఫీసురూమ్,సెక్యూరిటీ రూమ్ ,టాయిలెట్స్,వేయింగ్ బ్రిడ్జ్, పెద్దపల్లి, గోదావరిఖని, కాటారం నుండి మంథని పట్టణానికి వచ్చే రొడ్డుకు ప్రారంభంలో ఆర్చిలను రూ.9 కోట్ల 20 లక్షలతో ఏర్పాటు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.పట్టణంలోని పోచమ్మ వాడ ఎక్స్ రోడ్ నుంచి ఆర్టీసీ బస్సు డిపో వరకు,శ్రీరామ్ నగర్ నుంచి మాతాశిశువు హాస్పిటల్ వరకు రూ. 6 కోట్ల 71 లక్షలతో సెంట్రల్ లైటింగ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు ఆయన పేర్కొన్నారు. పట్టణంలో సమీకృత వెజ్, నాన్ వెజ్ సమీకృత మార్కెట్ నిర్మాణం, వివిధ వార్డులలో సిసి రోడ్లు, సైడ్ డ్రైయిన్ నిర్మాణ పనులను రూ. 8 కోట్ల 14 లక్షలతో మంజూరు చేసిపనులుప్రారంభించామని అన్నారు. అదేవిధంగా మోడల్ భవనంలో మున్సిపల్ భవనం 6 నెలల్లో నిర్మాణం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి సూచించారు. గత 10 సంవత్సరాలలో మంథని ప్రాంతం ఆశించిన అభివృద్ధి జరగలేదన్నారు.ముఖ్యమంత్రి,సహచర మంత్రుల సహకారంతో మంథని నుంచి మంచిర్యాలను కనెక్ట్ చేస్తూ రూ.140 కోట్లతో గోదావరి నదిపైబ్రిడ్జిమంజూరు చేయించు కున్నామన్నారు మంథని పట్టణానికి రింగ్ రొడ్డు నిర్మాణం వల్ల పట్టణ విస్తరణ పెరుగుతుందని మంత్రి తెలిపారు. పట్టణ విస్తరణ జరుగడం వల్ల దేశ విదేశాలలో ఇతర ప్రాంతాలలో స్థిర పడిన ప్రజలు సొంత గ్రామాలలో ఇండ్లు నిర్మించుకునేందుకు, ఇక్కడ పరిశ్రమల స్థాపనకు అవకాశం ఉంటుందని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, రోడ్ల అభివృద్ధి ద్వారా వాణిజ్య సదుపాయాలు మెరుగవుతాయని మంత్రి పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగారైతులుసంతోషంగా ఉన్నారన్నారు.రుణమాఫీ, సన్న వడ్లకు క్వింటాళ్ల రూ. 500 బోనస్ అందించడంతో పాటు ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు రైతు భరోసా క్రింద అందించే పెట్టుబడి సహాయాన్ని రూ. 12 వేలకు పెంచుతున్నామని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒకటి తర్వాత ఒకటి అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీవో సురేష్, ఎమ్మార్వోరాజయ్య ,మున్సిపల్ కమిషనర్ మనోహర్ పాల్గొన్నారు.

## రాష్ట్రంలోనే కరీంనగర్ డెయిరీని

# మొదటి స్థానంలో నిలబెట్టాం

**-డెయిరీ పై వస్తున్న ఆరోపణలు నమ్మవద్దు**
**-నాణ్యమైన పాలు, పదార్థాలను వినియోగదారులకు అందిస్తున్నాం**
**-పారదర్శికంగానే ఉద్యోగ నియామకాలు చేస్తున్నాం**
**-డెయిరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వర్ రావు**




**కరీంనగర్, జనవరి 7(నినాదం న్యూస్ ):** 1971 లో కరీంనగర్ డెయిరీ స్థాపన జరిగిందని , ఆరంభంలో బాగానే నడిచినా. ఆ తదుపరి నష్టాల బాటలో నడిచిందన్నారు. కరీంనగర్ డైరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వర్ రావు డైరీ లో ఏర్పాటు, చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ,1998 కి ముందు కరీంనగర్ డెయిరీ, రాష్ట్ర ప్రభుత్వ పాడి పరిశ్రమాభివృద్ధి సమాఖ్య కింద నడువగా ఆ సమయంలో ఆనాటి ఉమ్మడి జిల్లాలో రోజుకు 12 వేల లీటర్ల పాల సేకరణ జరిగితే కేవలం నాలుగువేల లీటర్ల విక్రయాలు జరిగేవి. కానీ అనుకున్న మేరకు పాల సేకరణ లేకపోవడం వల్ల సేకరించిన పాలు తగినంతగా విక్రయాలు లేక డెయిరీ నెత్తిన భారం పడిందని . ఓ దశలో నెలకు రూ. 30 లక్షల అదనపు భారంతో నష్టాల బాట పట్టింది. అటువంటి డెయిరీలో అనేక మార్పులు తెచ్చి, దాదాపు 55 కు పైగా సంక్షేమ పథకాలు అమలుచేసి ఈ రోజు రాష్ట్రంలో ప్రస్తుతం నంబర్ వన్ స్థానంలో నిలబెట్టాం అన్నారు.ఈ స్థానంకు చేరుకోవడానికి ప్రతి ఒక్కరి కృషి ఉందని. పార్టీలకు అతీతంగా జిల్లా ప్రజాప్రతినిధులు సహకరించారని,అధికారులు ప్రోత్సహించారన్నారు . డెయిరీ పరిధిలోని లక్ష మంది రైతులు ఈ డెయిరీ నమ్ముకొని ముందుకు నడిపిస్తున్నారని,వారి సహకారం, ప్రోత్సాహం వల్ల... డెయిరీ ఈ రోజు నంబర్ వన్ స్థానంలో నిలిచిందన్నారు.మా విని యోగదారుల సంఖ్య రోజు, రోజుకు పెరుగుతోంది. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా నాణ్యమైన పాలను, అందుకు సంబంధించిన వివిధ రకాల ప్రొడక్టను అందిస్తూ, నమ్మకాన్ని పెంచుకుంటున్నాము. ఇందులో భాగంగానే ఒకనాడు 12 వేల లీటర్ల పాల సేకరణ జరిగిన మన డెయిరీలో రోజుకు 1.80 లక్షల పాల లీటర్ల సేకరణ జరుగుతుంది అన్ని అలాగే 1.04 లక్షల లీటర్ల పాల విక్రయాలు జరుగుతున్నాయి. వివిధ రకాల ప్రొడక్టు తయారు చేయడానికి దాదాపు 40 వేల లీటర్ల పాలు అవసరం పడుతున్నాయి. ఇవి పోగా... దాదాపు ఇంకా 30 వేల లీటర్లను మనం పౌడర్ తయారు చేయడానికి చిత్తూరు పంపాల్సిన పరిస్థితి ఉందన్నారు.ఈ మధ్య ప్రభుత్వం యొక్క విజయ డెయిరీ నెయ్యి, వేములవాడ దేవాలయాలలో వాడాలని, ఈ రాష్ట్రంలో ఏ డెయిరీకి లేని ఆదరణ కరీంనగర్ డెయిరీకి ఉందని మనం గర్వంగా చెప్పుకోవచ్చు.

## త్వరితగతిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలి...

**-పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ పై సమీక్ష....**
**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష...**



**పెద్దపల్లి,జనవరి07(నినాదం):** పంచాయతీరాజ్ శాఖ పరిధిలో నూతనంగా మంజూరు చేసిన పనులను త్వరితగతిన మార్చి లోపు అభివృద్ధి పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు.పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ పై జిల్లా కలెక్టర్ మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,గ్రామీణ పంచాయతీ రాజ్ విభాగానికి సంబంధించి పురోగతి ఉన్న పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు.జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు,పాఠశాలల మరమ్మతు, కాంపౌండ్ వాల్,నిర్మాణ పనులు, రెసిడెన్షియల్ పాఠశాలల,హాస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని,ఈ పనులకు సంబంధించి టెండర్ చేపట్టి జనవరి 20 లోపు పనులు ప్రారంభించాలని, అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకుంటూ మార్చిలోపు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఈ.ఈ. పంచాయతీరాజ్ గిరీష్ బాబు,జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## నినాదం దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన ఏసిపి మడత రమేష్...




**మంథని జనవరి 7 (నినాదం న్యూస్):** నినాదం దినపత్రిక క్యాలెండరు ను గోదావరిఖని ఎసిపి మడత రమేష్ మంగళవారం మంథని పోలీస్ స్టేషన్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికలు ప్రజాస్వామ్యంలో ప్రముఖ పాత్ర పోషిస్తాయన్నారు. వార్తలను ఎప్పటికప్పుడు ప్రజలకు అందించేందుకు చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు పని చేస్తాయన్నారు. నినాదం పత్రికలో ప్రచురిస్తే దానిపై ప్రజలు చర్చించుకునే విధంగా ఉంటుందన్నారు. పత్రిక యజమాన్యానికి నూతన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంథని సిఐ బి. రాజు గౌడ్, మంథని ఎస్సై డి రమేష్, ముత్తారం ఎస్ఐ జి. నరేష్ రామగిరి ఎస్ఐ చంద్రకుమార్ నినాదం మంథని ఆర్ సి ఇంచార్జ్ హరీష్ రాజిరెడ్డి పాల్గొన్నారు.



# టీఎన్జీఓల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**కరీంనగర్, జనవరి 7 (నినాదం న్యూస్ ):** .హైదరాబాదులోని పబ్లిక్ గార్డెన్ లలిత కళాతోరణం లో జరిగిన టీఎన్జీవోల కేంద్ర సంఘం అధ్యక్షులు ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేని సారధ్యంలో జరిగిన స్టాండింగ్ కౌన్సిల్ సమావేశం , 2025 డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా టీఎన్జీవోల కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి ప్రసంగం ఉద్యోగులను ఉత్రూతలూగించింది. ఉద్యోగుల కేకలు చప్పట్లు హర్షధ్వనాల మధ్య ఉద్యోగులకు సంబంధించిన నికార్సయిన డిమాండ్లను చెప్పడంలో వారి మాటలు ఉద్యోగుల హృదయాన్ని కదిలించాయి ప్రభుత్వ సంక్షేమ పథకాలే గాని ప్రభుత్వానికి సంబంధించిన ఏ పనినైనా ఉద్యోగులు సక్రమంగా సవినయంగా చేస్తున్నారని అట్టి ఉద్యోగులను కడుపులో పెట్టుకొనే బాధ్యత ప్రభుత్వం మీద ఎంతైనా ఉందని అన్నారు. ప్రసంగం ఉద్వేగ పూరితమైన మాటలతో ప్రతి ఉద్యోగి హృదయం కదిలించి వారి కష్టాలను కన్నీళ్లను కండ్ల ముందు ఉంచడంలో వారు సఫలీకృతులయ్యారు ఈ సందర్భంగా ప్రతి ఉద్యోగి రాబోయే రోజుల్లో ప్రభుత్వానికి సంబంధించిన అన్ని కార్యక్రమాలను చిత్తశుద్ధితో పని చేస్తామని హామీ ఇచ్చారు ఇట్టి స్టేట్ స్టాండింగ్ కౌన్సిల్ మీటింగ్ లో కరీంనగర్ జిల్లా నుండి సుమారుగా 150 మంది నాయకులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి సైన్యం లక్ష్మణరావు అసోసియేట్ అధ్యక్షులు ఒంటెల రవీందర్ రెడ్డి జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి కేంద్ర సంఘం నాయకులు రాగి శ్రీనివాస్ నాగుల నరసింహస్వామి ప్రభాకర్ రెడ్డి సర్దార్ హర్మేందర్ సింగ్ హరికృష్ణ టౌన్ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ రూరల్ కార్యదర్శి శ్రీమాన్ రెడ్డి తిమ్మాపూర్ అధ్యక్షులు పోలు కిషన్ కార్యదర్శి నాగరాజు నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం కార్యదర్శి శంకర్ జిల్లా నాయకులు రమేష్ గౌడ్ ప్రసాద్ రెడ్డి సునీత సబితా శైలజ విజయలక్ష్మి మేరి లలితా కామ సతీష్ గిరిధర్ రావు అజయ్ నారాయణ బాలాజీ రాజేశ్వరరావు పాల్గొన్నారు.

## చైనా మాంజా అమ్మితే కఠిన చర్యలు.

### -పట్టణంలో పలు దుకాణాలను తనిఖీ చేసిన పోలీసులు.



**జమ్మికుంట, జనవరి 7 (నినాదం న్యూస్) :** చైనా మాంజా ను రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిందని పతం గులు ఎగరవేయ డానికి ఎవరైనా చైనా మాంజాను ఉపయోగించిన అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ సీఐ వరగంటి రవి తెలిపారు. మంగళవారం పట్టణంలోని పలు షాపులలో ఆయన తనిఖీలు నిర్వహించారు. అనంతరం పతంగులు అమ్ముతున్న షాపు యజమానులకు చైనా మాంజ గురించి వివరించి దానిని అమ్మకూడదని వారికి సూచించారు. పతంగులకు మాంజ దారం వాడడం వల్ల జరిగిన ప్రమాదాలతో కొన్ని ప్రాణాలు పోయాయని అలాంటి వాటికి దూరంగా ఉండాలని ఆయన తెలిపారు.

## నిజాలు రాసే వార్తాపత్రిక నినాదం..

## క్యాలెండర్ ఆవిష్కరించిన ఆర్డీవో సురేష్



**మంథని జనవరి 7(నినాదం న్యూస్):** ప్రస్తుత పరిస్థితుల్లో నిజాలు రాసే వార్త పత్రిక గా నినాదం నిలిచిందని మంథని ఆర్డిఓ సురేష్ అన్నారు. మంగళవారం రెవెన్యూ డివిజనల్ కార్యాలయం లో నినాదం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. అదేవిధంగా మండల రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ రాజయ్య నినాదం పత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ గిరి, ఆర్ ఐ త్రివేణి, మంథని నినాదం ఆర్ సి ఇంచార్జ్ హరీష్ రాజిరెడ్డి పాల్గొన్నారు

## కౌటాల గ్రామపంచాయతీని విభజించొద్దు



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి 07(నినాదం న్యూస్):** కౌటాల గ్రామపంచాయతీని విభజించొద్దని పలువురు నాయకులు మంగళవారం ఎంపీడీవో ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. కౌటాల గ్రామపంచాయతీని మేజర్ గ్రామపంచాయతీగా లేదా మున్సిపాలిటీగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.కొందరు స్వార్థ రాజకీయ నాయకుల చర్యలపై వారు అసహనం వ్యక్తం చేశారు. కొంతమంది నేతలు తమ స్వార్థపూరిత ప్రయోజనాల కోసం గ్రామపంచాయతీని విడదీసే కుట్రలు చేస్తున్నారని ఇది స్థానికులకు నష్టాన్ని కలిగించడంతో పాటు, అభివృద్ధి అవకాశాలను కూడా కట్టడి చేస్తుందని తెలిపారు. గ్రామ ప్రజల అభివృద్ధి మరియు సంక్షేమం కోసం, కౌటాల గ్రామపంచాయతీని విడదీయొద్దని వారు పునరుద్ఘాటించారు. ఈ విషయంపై సంబంధిత అధికారుల దృష్టి తీసుకెళ్ళామని, ప్రజలు కూడా తమ అభిప్రాయాలను వ్యక్తం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మల్లయ్య, పెద్దపల్లి పోశం, నాయిని సిద్దయ్య, టెక్కం శ్యామ్రావు, గోగర్ల సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## టియుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి 07 (నినాదం న్యూస్) :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో మంగళవారం టి యు టి ఎఫ్-2025 క్యాలెండర్ ను కౌటాల సీఐ రమేష్ ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. మండల ఇన్చార్జి విద్యాధికారి జి. హనుమంతు, వివిధ పాఠశాలల పీజీ హెచ్ఎంలు అరుణ్ కుమార్, నానాజీ చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్ ను ఉపాధ్యాయులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టి యు టి ఎఫ్ సంఘం మండల అధ్యక్షుడు ఏం. శ్యామ్ రావు, ప్రధాన కార్యదర్శి ఎన్. శ్రీనివాస్, ఉపాధ్యాయులు శివాజీ, సునీల్, మధుకర్, సంజయ్, మహేష్, కవిత, తిరుపతి, రవి, విట్టల్, రాకేష్, మిలింద్, ప్రశాంత్, సాయి కుమార్,కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఈత వనం తొలగించిన వ్యక్తి పై చర్యలు ఎక్కడ ?

### -గీత కార్మికులకు అండగా నిలిచేదెవరు ?
### -నిర్లక్ష్యం వహిస్తున్న ఆబ్కారీ అధికారులు



**జమ్మికుంట, జనవరి 7(నినాదం న్యూస్):** ఈత వనం తొలగించిన వారిపై చర్యలు తీసుకోకుండా గీత కార్మికుల కు అండగా నిలువాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్లక్ష్య వైఖరి చూపడం పట్ల గీతా కార్మికులు అసహనం వ్యక్తం చేసిన సంఘటన మడిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.. జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో గత నెల 28న ఆకుల కొమురయ్య అనే వ్యక్తి ఈత చెట్లను దౌర్జన్యంగా తొలగించగా ఎక్సైజ్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయగా ఇప్పటికి ఈత వనం తొలగించిన తీరును పరిశీలించడానికి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు..గీతా కార్మికుల జీవనోపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈత చెట్లను పెంచాలని అధికారికంగా కార్యక్రమాలు చేపట్టి మొక్కలు నాటుతున్నప్పటికీ వాటిని పట్టించుకున్న పాపాన పోవడమే కాకుండా ఈత చెట్లను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని గీతా కార్మికులు గత 12 రోజుల క్రితం ఫిర్యాదు చేసి అధికారుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ పరిశీలనకు మాత్రం రాకుండా కాలయాపన చేస్తున్నారని పేర్కొన్నారు. ఇదే విషయం గురించి ఎక్సైజ్ సిఐని కలిసేందుకు కార్యాలయం కు వెళ్లగా అక్కడ విధులలో ఉన్న ఎస్సై సౌమ్య గీతా కార్మికులకు సంబంధించిన సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్య వైఖరి వహిస్తూ వాటి వల్ల ఏమీ ఉపయోగం అంటూ మాట్లాడుతూ కార్మికులను కించపరిచే విధంగా మాట్లాడిందని, బాధితులకు అండగా ఉండాల్సిన ఎక్సైజ్ అధికారులే దౌర్జన్యంగా ఈత వనం తొలగించిన వారికి వత్తాసు పలుకుతూ మామూళ్లకు తలగుతున్నారని పలువురు గీతా కార్మికులు ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు...ఈ కార్యక్రమంలో మడిపల్లి గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు ఓల్లాల రాజు, భాస్కర్ గౌడ్, మాచర్ల సదానందం గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు..

## లక్ష డప్పులు.. వెయ్యి గొంతులు

## నియోజకవర్గ ఇంఛార్జి గా ఆకినపల్లి శిరీష



**జమ్మికుంట, జనవరి 7(నినాదం న్యూస్):** ఏపూరి సోమన్న నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరగబోయే వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహా కళా ప్రదర్శన కార్యక్రమానికి హుజురాబాద్ నియోజకవర్గ ఇంఛార్జి గా ఆకినపల్లి శిరీష - ప్రవీణ్ ని నియమించారు. ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా చేస్తున్న పోరాటానికి మద్దతుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంఛార్జి ఆకినపల్లి శిరీష మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు ఏపూరి సోమన్న అధ్యక్షతన మంద కృష్ణ మాదిగకు మాదిగ కళా నాయకుల కవాతుకు మద్దతుగా మాదిగలంతా సహకరించాలని వార్డు మెంబర్ నుండి పార్లమెంటు సభ్యుని వరకు అటెండర్ నుండి ఐఏఎస్ ఆఫీసర్ వరకు మనిషికో డప్పు పట్టుకొని కదలిరావాలని పిలుపునిచ్చారు.. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు..